## గురుకులాల్లో కలుషిత ఆహారం

హైదరాబాద్,నిర్మల్ జిల్లా నర్సాపూర్ మండలం కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో 11 మంది విద్యార్థినులు తీవ్ర అస్వస్థతకు గురైన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ట్విట్టర్ వేదికగా స్పందించారు. మొన్న భువనగిరి గురుకుల హాస్టల్లో కలుషిత ఆహారం తిని చనిపోయిన ప్రశాంత్ ఉదంతాన్ని మరవక ముందే మరో ఫుడ్ పాయిజన్ ఉదంతం వెలుగులోకి రావడం దారుణమన్నారు. నిర్మల్ జిల్లా నర్సాపూర్ మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో శుక్రవారం 11 మంది విద్యార్థినులు కలుషిత ఆహారం తిని తీవ్ర అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చేరారని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలనలో దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ గురుకులాల పట్ల కాంగ్రెస్ నిర్లక్ష్య వైఖరికి ఈ ఉదంతాలు అద్దం పడుతున్నాయని ధ్వజమెత్తారు. ప్రభుత్వం వెంటనే బాధిత విద్యార్థులకు మెరుగైన చికిత్స అందించాలి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

TELTEL/2015/66279

# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :57 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేదీ: ఆదివారం 21-04-2024 | పేజీలు:4 వెల: 2.00

## కాంగ్రెస్‌ను ఇక నమ్మే పరిస్థితి లేదు



సంగారెడ్డి,ఏప్రిల్20: ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీని నమ్మే స్థితిలో జనాలు లేరు అని మాజీ స్పీకర్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ నామినేషన్ దాఖలు చేసిన అనంతరం పోచారం శ్రీనివాస్ రెడ్డి సంగారెడ్డిలో మీడియాతో మాట్లాడారు .జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా గాలి అనిల్ కుమార్ ఈ రోజు నామినేషన్ వేయడం జరిగిందని తెలిపారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు కేసీఆర్‌కు తెలిసినట్టు ఎవరికి తెలియదన్నారు. ఓట్ల కోసం కాంగ్రెస్ పార్టీ ప్రజలను నమ్మించి వంచించింది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను గాలికి వదిలేసింది.

ప్రజలకు కాంగ్రెస్ పార్టీపై విశ్వాసం సన్నగిల్లుతుంది. కాంగ్రెస్ పార్టీ చెబుతున్న అబద్దాలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. రుణమాఫీపై భట్టి విక్రమార్క ఒక మాట, సీఎం రేవంత్ రెడ్డి మరోమాట మాట్లాడుతున్నాడు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల వారిని మోసం చేసింది. కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెబుతారని పోచారం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.బీజేపీ పార్టీ తెలంగాణ రాష్ట్రనికి చేసింది ఏమిలేదు. పదేళ్లుగా విభజన హామీలను బీజేపీ నేర్చలేదు. తెలంగాణకు నిధులు ఇవ్వకుండా కేంద్రం నిర్లక్ష్యం చేసింది. జహీరాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించబోతుంది. గాలి అనిల్ కుమార్ కారు గుర్తుపై ఓటు చేసి గెలిపించండి అని పోచారం శ్రీనివాస్ రెడ్డి కోరారు.

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గళం.. నాగర్‌కర్నూల్‌కు బలం

హైదరాబాద్: సంచలనాలకు, సంస్కరణలకు, సరికొత్తగా పేరు పెట్టింది బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (కేటీఆర్) అన్నారు. నల్లమల ప్రాంతంలో పుట్టిన ఆయన తన ఆరేండ్ల పదవీకాలాన్ని వదులుకొని బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం బహుజనవాదాన్ని భుజాన ఎత్తుకొని ప్రజాసేవలోకి అడుగుపెట్టారని చెప్పారు. ఐపీఎస్‌గా పదవీలో ఉన్నప్పుడు పోలీస్ వ్యవస్థలో ఎన్నో వినూత్న మార్పులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. ఫ్రెండ్లీ పోలీసింగ్‌కి ఆయనే ఆద్యుడని ఏర్పాటు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తోపాటు ఐక్యరాజ్యసమితి కోసం ఒకప్పటి యుగోస్లావియాలో కూడా పని చేసినట్లు గుర్తుచేశారు. తన సేవలకు గాను రాష్ట్రపతి పురస్కారం, యునైటెడ్ నేషన్స్ మెడల్, పోలీస్ ల్యాంట్రి మెడల్ వంటి ఎన్నో అత్యున్నత పురస్కారాలను అందుకున్నారు.తెలంగాణ ఏర్పాటుకు కేసీఆర్ నాయకత్వంలో జరిగిన గురుకుల విద్యావిప్లవంలో ప్రవీణ్ కుమార్ పాత్ర అమోఘమైనదని చెప్పారు. సాంఘిక సంక్షేమ గురుకులాల ద్వారా ఎందరో బలహీనవర్గాలకు చెందిన విద్యార్థులు ఉన్నత చదువులు అందుకోవడానికి, ప్రతిష్టాత్మక విద్యాలయాల్లో సీట్లు సంపాదించేందుకు.. జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో క్రీడల్లో రాణించేందుకు



తన తోడ్పాటును అందించారని తెలిపారు. ప్రవీణ్ కుమార్ ఇప్పుడు నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా మన ముందుకు వస్తున్నారని. సమర్ధత గల నాయకులు పార్లమెంట్‌లో ఉంటే ఆ పదవికి వన్నె తేవడం ఖాయమని, మన సమస్యల పరిష్కారం తథ్యమన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గళం.. నాగర్‌కర్నూల్‌కు బలమంటూ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. కాగా, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై బీఆర్ఎస్ పార్టీ ఓ వీడియో విడుదలైంది.

## బీజేపీ ప్రభుత్వం ఎవరి ముందు తలదించుకోదు..

నాందేడ్ :కాంగ్రెస్ వైఖరి వల్ల ఇక్కడి రైతులు పేదలుగా మారారని, పరిశ్రమలకు సంబంధించిన అవకాశాలు నాశనమయ్యాయని ప్రధాని మోడీ అన్నారు. మహారాష్ట్రలోని నాందేడ్‌లో ఈరోజు జరిగిన ర్యాలీలో ఆయన ప్రసంగిస్తూ%ా% ఇండియా కూటమిని కూడా లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించారు. భారతదేశ రక్షణ రంగాన్ని కాంగ్రెస్ బలహీన పరిచిందని, వారు సైన్యానికి ఆయుధాలు కొనుగోలు చేయడంలో తమ స్వప్రయోజనాలను కూడా చూస్తున్నారని విమర్శించారు. వైమానిక దళం రాఫెల్ యుద్ధ విమానాలను పొందకుండా ఉండేందుకు వారు తమ శక్తినంతా ఎలా ఉపయోగించారో దేశం మొత్తం చూసిందనీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండి ఉంటే తేజస్ యుద్ధ విమానం కూడా మన రక్షణ వ్యవస్థలో ఉండేవి కావన్నారు.బీజేపీ చేసిన వాగ్దానాలను మరోసారి ప్రస్తావించిన మోడీ. ప్రతి కుటుంబానికి రేషన్, చికిత్స ఖర్చు ముఖ్యమని, దీన్ని దృష్టిలో ఉంచుకుని, వచ్చే 5 సంవత్సరాలకు ఉచిత రేషన్ సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. ఈ ఉచిత రేషన్ తో పాటు గ్యాస్ కనెక్షన్లు కూడా అందిస్తున్నామని తెలిపారు. ఆయుష్మాన్ యోజన పేదలను లక్షల రూపాయల ఖర్చు నుండి కూడా కాపాడుతుందనీ, మన దేశంలో పేదలతో పాటు 70 ఏళ్లు పైబడిన వారెవరైనా.. ఉచిత చికిత్స పథకం ప్రయోజనం పొందుతారని మోడీ హామీ ఇచ్చారు.

**యువరాజుకు ఓటమి భయం**

%రాహుల్ గాంధీ మొదట అమేథీని వదిలి కేరళలోని వయనాడ్‌కు వెళ్లారని మోడీ చెప్పారు. ఇప్పుడు వయనాడ్‌లో కూడా ఓటమి భయం పట్టుకుందని అన్నారు. తాజాగా ఈ ప్రిన్స్ (రాహుల్ గాంధీ) ఇప్పుడు వయనాడ్‌ని వదిలి మరో సురక్షిత సీటు కోసం వెతుకుతున్నారని ఎద్దేవా చేశారు.. అలాగే, కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీని గురించి మాట్లాడుతూ.. కొంత మంది నాయకులు లోక్‌సభ స్థానాల్లో ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందారని.. కానీ, ఈసారి రాజ్యసభ ద్వారానే ప్రవేశించారని దెప్పి పొడిచారు.

**ఐదేళ్లలో బలమైన ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దుతాం**

రానున్న ఐదేళ్లలో భారత్‌ను ప్రపంచంలోనే పెద్ద శక్తిగా మార్చేందుకు ఈ ఎన్నికలు జరుగుతున్నాయని మోడీ తన ప్రసంగంలో పేర్కొన్నారు. ప్రపంచమంతటా యుద్ధ మేఘాలు ఎలా కమ్ముకుంటున్నాయో చూస్తారనీ, ప్రపంచంలో యుద్ధ వాతావరణం ఉన్నప్పుడు భారతదేశంలో యుద్ధ ప్రాతిపదికన శాంతియుతంగా



ఎన్నికలు జరుగుతున్నాయని తెలిపారు. కరోనా కాలంలో కేంద్ర ప్రభుత్వం చేసిన పనిని వివరిస్తూ.. గత 10ఏళ్లలో సుస్థిర ప్రభుత్వం.. దేశప్రజల ప్రయోజనాల కోసం ఎలా పనిచేస్తుందో చూశామన్నారు. కరోనా సంక్షోభం సమయంలోనూ బీజేపీ ప్రభుత్వం సమర్థవంతంగా పనిచేసిందనీ, దేశంలోని ప్రతి పౌరుడిని రక్షించిందని తెలిపారు. అలాగే.. ప్రపంచ దేశాలకు భారత్ అండగా నిలిచిందని తెలిపారు.

**బీజేపీ ప్రభుత్వం ఎవరికీ లొంగదు**

%బీజేపీ ప్రభుత్వం ఎవరినీ లొంగదీసుకోవడం లేదని, ఎవరి ముందు తలవంచడం లేదన్నారు. భారత్‌కు చవకగా చమురు లభించాలి, కాబట్టి జాతీయ ప్రయోజనాల దృష్ట్యా కీలక నిర్ణయం తీసుకున్నామనీ, భారతీయ రైతులకు సరిపడా ఎరువులు అందేలా జాతీయ ప్రయోజనాల దృష్ట్యా కీలక నిర్ణయం తీసుకున్నామన్నారు. అదే సమయంలో ప్రధాని మోడీ పాకిస్తాన్‌పై విరుచుకుపడ్డారు. నేడు పాక్ ఆహారధాన్యాల కోసం కొట్టుమిట్టాడుతోందని, ప్రపంచంలోని అనేక దేశాల్లో చాలా దారుణ పరిస్థితి ఎదుర్కొంటున్నాయనీ, చాలా దేశాలు ఆర్థికంగా దివాళా తీస్తున్నాయని పేర్కొన్నారు. మన పొరుగుదేశం ఉగ్రవాదాన్ని పెంచిపోషించి నేడు ఆహారం కోసం తహతహలాడుతుందని ప్రధాని అన్నారు. గుప్పెడు గోదుమ పిండి కోసం ఆ దేశ ప్రజలు అల్లాడుతున్నారని అన్నారు.. కానీ పదేళ్ల పాలనలో ఆహార కొరత లేకుండా చూశామని, మిగులు బియ్యాన్ని పేదలకు ఉచితంగా అందిసున్నామని చెప్పారు మోదీ.

## ప్రతీకారదాడి నిజమైతే తాము అంతకుమించి.. ఇజ్రాయెల్‌కు ఇరాన్ హెచ్చరిక



టెహ్రాన్: దాడులు ప్రతిదాడులతో ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య (ఇజ్రాయెల్–ఇరాన్) నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. ఇరాన్‌పై ఇజ్రాయెల్ డ్రోన్లు, క్షిపణులతో విరుచుకుపడటంతో అవి మరింత ముదురుతున్నాయి. తమ భూభాగంపై డ్రోన్లతో దాడి చేసిన ఘటనపై ఇరాన్ విదేశాంగ మంత్రి హొస్సేన్ అమిరాబ్దోల్లాహియాన్ (హొస్సేన్ అమిరబ్దోల్లాహియాన్) ఇజ్రాయెల్‌కు హెచ్చరికలు జారీ చేశారు. డ్రోన్ దాడులను ఇజ్రాయెల్ ప్రతీకారంతో చేసినట్లయితే ఎవరైనా కూడా అంతకుమించి ప్రతిదాడులకు దిగుతామని వార్నింగ్ ఇచ్చారు. శుక్రవారం నాటి డ్రోన్ దాడులకు సంబంధించి పూర్తి దర్యాప్తు చేస్తున్నామని.ఇరాన్‌లోని ఇస్ఫహాన్ సిటీ వైమానిక స్థావరం, అణు కార్యక్రమాల ప్రాంతంలోకి చొచ్చుకొచ్చినవి డ్రోన్లు కాదని, అవి పిల్లలు ఆడుకునే బొమ్మలు అంటూ ఎద్దేవా చేశారు. డ్రోన్ల దాడిని ఇజ్రాయెల్ చేసిన్నట్లు ఇంకా నిర్ధారణ కాలేదని, పరిశోధన టెహ్రాన్‌లో దర్యాప్తు కొనసాగుతున్నదని చెప్పారు. ఇరాన్‌పై ఇజ్రాయెల్ డ్రోన్‌కు ఉన్నట్లు నిర్ధారణ అయితే తాము దానికి మించిన ప్రతిదాడులను గుర్తించింది. అలా కాకపోతే ఇక్కడితో ముగిస్తామన్నారు.ఇరాన్‌లో అణు కార్యక్రమాలకు కేంద్రంగా ఉన్న ఇస్ఫహాన్ నగరంపై శుక్రవారం తెల్లవారుజామున క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడ్డారు. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌కు దక్షిణంగా 350 దూరంలో ఉన్న ఇస్ఫహాన్ ఇరాన్ మిలటరీకి ప్రధాన ఎయిర్‌బేస్‌గా కూడా ఉంది. నగరంలో భారీ పేలుడు శబ్దాలు వినిపించాయని, ఆకాశంలో డ్రోన్లు కన్పించాయని, అయితే అవి దేనికో అర్థం కాలేదని స్థానికులు తెలిపారు. ఆ నగరంలో అతిపెద్ద సైనిక శిబిరంతో పాటు పలు అణు కేంద్రాలు ఉండటంతో ఇరాన్‌ను దెబ్బతీయాలనే ఉద్దేశంతో ఇజ్రాయెల్ ఈ దాడికి పాల్పడి ఉండవచ్చు. ఇజ్రాయెల్ దాడితో అప్రమత్తమైన ఇరాన్ ఎయిర్ డిఫెన్స్ బ్యాటరీలను మోహరించడమే కాక, గగనతల రక్షణ వ్యవస్థను సిద్ధం చేసింది. తాము జరిపిన దాడుల గురించి ఇజ్రాయెల్ మిలటరీ ఎలాంటి ప్రకటన చేయలేదు.

**గగనతలం మూసివేత..**

ఇజ్రాయెల్ దాడులతో ఇరాన్‌లోని గగనతలాన్ని మూసివేశారు. పౌర, వాణిజ్య విమాన సర్వీసుల రాకపోకలను నిలిపివేశారు. కొన్ని విమానాలను దారి మళ్లించగా, వాటిని వేరే విమానాశ్రయాల్లో ల్యాండింగ్ చేశారు. దీనితో ఏం జరుగుతుందో తెలియక ప్రయాణికులు అయోమయానికి సిద్ధమయ్యారు. దుబాయ్ కేంద్రంగా నడుస్తున్న ఎమిరేట్స్, ఫ్లయ్ దుబాయ్ సంస్థలు ఎలాంటి కారణం వెల్లడించకుండా పశ్చిమ ఇరాన్‌కు వెళ్లాల్సిన విమానాలను దారిమళ్లించాయి. కాగా, మధ్య ప్రాచ్యంలో జరుగుతున్న తాజా పరిణామాలపై యూఎస్ స్టేట్ సెక్రటరీ ఆంటోనీ బ్లింకెన్ ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు.

## హైదరాబాద్‌లో ఉరుములు,మెరుపులతో కూడిన వర్షం..


హైదరాబాద్: ఉక్కబోతతో ఉక్కిరిబిక్కిరవుతున్న హైదరాబాద్ (హైదరాబాద్) నగరవాసులకు కాస్త ఊరట లభించింది. పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం  కురుస్తున్నది. రాజేంద్రనగర్, తుర్కయంజాల్, కొత్తపేట, సరూర్‌నగర్, నాగోల్, చైతన్యపురి, చంపాపేట, సైదాబాద్, శంషాబాద్ అశోక్ ఆదిబట్ల, చార్మినార్, నాంపల్లి, మలక్‌పేట్, దిల్‌సుఖ్‌నగర్, వనస్థలిపురం, హయత్ న గర్, అబ్దుల్లాస్‌పూర్ క్రాస్‌నగర్ గ్లింగంపల్లి, రాంనగర్, అడిక్‌మెట్, ఖైరతాబాద్, లక్డీకపూల్, తార్నాక, ఓయూ క్యాంపస్, హబ్సిగూడ, నాచారం, మల్లాపూర్, ఉ ప్పల్, నారాయణ గూడ, హిమాయత్‌నగర్, లిబర్టీ, బషీర్‌బాగ్, లంగర్‌హౌస్, కార్వాన్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, మెపంపట్నం పేట, జల్‌పల్లిలో వర్షం కురుస్తోంది. దీంతో నగరమంతా ఒక్కసారిగా వాతావరణం చల్లబడిం ది. ఆకాశం మేఘావృతమై ఉన్నది. శనివారం ఉదయం నుంచి చల్లని గాలులు వీస్త వడ పొద్దున 7 గంటల నుంచే సూర్యుని సెగలతోపాటు సతమతమవుతున్న నగర ప్రజలు  ఊపిరిపీల్చుకుంటున్నారు.

కాగా, భానుడి భగభగలతో రాష్ట్రమంతా నిప్పుల కొలిమిని తలపిస్తున్నది. గరిష్ఠ స్థాయిలు పెరిగాయి. వడగాలులు, ఉక్కపోతతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. శుక్రవారం రాష్ట్రంలోనే అత్యధికంగా మంచిర్యాలలో 45.2 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. రాష్ట్రంలోని నగరాలు, పట్టణాల్లో మధ్యాహ్నం వేళ రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. కొన్ని ప్రాంతాల్లో కర్ఫ్యూ వాతావరణం కనిపించింది. రాష్ట్రంలో శుక్రవారం ఒక్కరోజే వడదెబ్బ సోకి



ఐదుగురు వ్యక్తులు మృత్యువాత పడ్డారు. రాబోయే రోజుల్లో గరిష్ఠంగా 2 నుంచి 3 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అందిస్తుంది.ఈ నెల 22, 23 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా అకడకడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించింది. ఎండల మధ్య మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల మధ్య బయటకు వెళ్లొద్దని వైద్య, ఆరోగ్య శాఖ సూచించింది. తప్పక వెళ్లేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వృద్ధులు, దీర్ఘకాలిక పిల్లలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు, గర్భిణులు చాలా జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు.

## రాష్ట్రంలో చట్టం అనేది ఉందా..



అమరావతి, రాష్ట్రంలో అసలు చట్టం అనేది అమలు అవుతుందా అని తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు, సెంట్రల్ నియోజకవర్గం కూటమి అభ్యర్థి బోండా ఉమామహేశ్వరరావు ప్రశ్నించారు. ఎన్నికల కోడ్ రాష్ట్రంలో అమలవుతున్నా నిత్యం పోలీసులు వేధింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాళ్ల దాడిలో అమాయకులను బలి చేస్తున్న పోలీసు కమిషనర్‌కు కనీస నీతి, నిజాయితీ, న్యాయం నియమావళి లేదని ఆరోపించారు. విజయవాడలోని మొగల్రాజపురం ఆయన స్వగృహంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బోండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ సీఎంపై జరిగిన రాళ్ల దాడిపై సిబిఐ ఎంక్వయిరీ చేయాలని మొట్టమొదటగా డిమాండ్ చేసింది తానేనని స్పష్టం చేశారు. జగన్ ప్రభుత్వం పోలీసు వ్యవస్థను దుర్వినియోగం చేస్తుందని ఆరోపించారు. ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత అధికారులు అందరూ కమిషనర్ పరిధిలోకి వెళతారనీ, కానీ మన రాష్ట్రంలో అలా జరగట్లేదన్నారు. పోలీసులు తనను నిత్యం వేధిస్తున్నారనీ చెప్పారు.నిన్న తన ఆఫీస్ వద్దకు 100మంది పోలీసులు వచ్చారనీ, మైనర్ ను తప్పుడు కేసు పెట్టి అరెస్టు చేస్తారనీ, తాము చెప్పినట్టుగా 164 స్టేట్ మెంట్ ఇవ్వకపోతే మీ కొడుకు బయటకు రాదని ముద్దాయి సతీష్ తల్లి తండ్రిని భయపెట్టారని తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఐఏఎస్ లు, ఐపీఎస్ లు సిగ్గుతో తల దించుకోవాలన్నారు.

రాళ్ల దాడిలో తప్పుడు బర్త్ సర్టిఫికేట్ సృష్టించి మైనర్ ను ఇరికించారన్నారు. సెంట్రల్ నియోజకవర్గంలో ఉండే దుర్గారావు ఎక్కడ ఉన్నాడో ఇప్పటివరకు ఆచూకీ తెలియ రాలేదన్నారు. ఇంతవరకు కోర్టులో ఎందుకు ప్రవేశ పెట్టలేదని ఆయన పోలీసులను ప్రశ్నించారు. పోలీసుల అదుపులో ఉన్న వ్యక్తిని 24 గంటలలో జడ్జి ముందు ప్రవేశ పెట్టాలని తెలియదా అని అన్నారు. రాష్ట్రంలో చట్టం అనేది ఉందా అని ఆయన ప్రశ్నించారు.ఇంత జరుగుతున్నా ఎన్నికల కమిషన్ పట్టించుకోదా అని అన్నారు. మొదటి రోజే సీబీఐ ఎంక్వైరీ వేయమని మేమే అడిగామనీ, గవర్నర్ ను కలసి సీబీఐ ఎంక్వైరీ చేయమని అడిగినట్లు గుర్తు చేశారు. జగన్ తన వ్యవస్థలను ఇప్పటికీ తన గుప్పెట్లో పెట్టుకునీ, అందరిని ఆడిస్తున్నాడని విమర్శించారు. పోలీస్ కమిషనర్‌కు కొంచమైనా నీతి, న్యాయం ఉండాలన్నారు. తనకోసం వడ్డెర గూడెం వాళ్ళని ఇబ్బంది పెడుతున్నారని చెప్పారు. తెలంగాణలో జీ హుజూర్ అన్న నాయకులు ఇప్పుడు జైల్లో ఉన్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలన్నారు. జూన్ 4 తర్వాత అందరి సంగతి చూస్తానని హెచ్చరించారు. తనను తప్పుడు కేసులో ఇరికించాలని అనుకొంటే వారిని ఊరికే వదిలిపెట్టనన్నారు. దుర్గారావును వివేకా లాగా ఏమైనా చేసే అవకాశం ఉందని అనుమాన వ్యక్తం చేశారు. తప్పుడు కేసులు బనాయిస్తే న్యాయ పోరాటం చేస్తానని బోండా ఉమామహేశ్వరరావు తెలిపారు.

## కడపలో షర్మిల నామినేషన్...



కడప : లోక్ సభ ఎన్నికల్లో భాగంగా కడప స్థానానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఇవాళ నామినేషన్ వేశారు. ముందుగా ఇడుపుల పాయలో వైఎస్ ఘాట్ వద్ద షర్మిల తన తండ్రికి నివాళులు అర్పించారు. షర్మిలతో పాటు వైఎస్ సునీత ప్రార్థనల్లో పాల్గొన్నారు. నామినేషన్ పత్రాలను ఇడుపుల పాయలోని వైఎస్ సమాధి వద్ద పెట్టి ఆశీస్సులు తీసుకున్నారు.అనంతరం ఇడుపులపాయ నుంచి ర్యాలీగా వెళ్లి కడప కలెక్టరేట్‌లో ఆర్వోకు నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కడప జిల్లా ప్రజలు ఎన్నికల్లో మంచి తీర్పు ఇవ్వాలని షర్మిల కోరారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

సంపాదకీయం

ఆదివారం 21-04-2024

# తెలంగాణ మెడపై యూటీ కత్తి

ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పాటు కావాలనే ప్రజల బలమైన ఆకాంక్ష వెనుక ఓ సుదీర్ఘ చారిత్రక నేపథ్యం ఉన్నది. ఇది ఒక్క రోజులోనో, ఒక్క సంఘటనతోనో, కొద్దికాలపు వివక్షతోనో ఏర్పడిన భావన కాదు. రాష్ట్రం ఏర్పాటు కోసం చావోరేవో అన్నరీతిలో జనం కొట్లాడటం వెనుక 150 ఏండ్ల దుఃఖం ఉన్నది. ఒక దాని తర్వాత ఒకటిగా జరిగిన అన్యాయాలన్నీ, ఒకదానికి ఒకటి తోడై ప్రజలు ఉద్యమించక తప్పని పరిస్థితిని సృష్టించారు.విశ్వ ప్రయత్నాలు విఫలమైన తర్వాత కేసీఆర్ నాయకత్వంలో వ్యూహాత్మకంగా, ప్రజాస్వామ్యయుతంగా సాగిన మలిదశ పోరాటం.. ఉద్యమాన్ని విజయతీరాలకు చేర్చే వరకు నిరాటంకంగా సాగింది. అలా కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ సిద్ధించింది. స్వరా ష్ట్రం వచ్చిందని సంబరపడితే సరిపోదు, సాధించిన దానితో సంతృప్తి చెందితే పొరపాటే అవుతుంది. ఆ పొరపాటు కేసీఆర్ చేయలేదు. సీమాంధ్ర నాయకులు ఎన్నో చెప్పారు. తెలంగాణ వస్తే కరెంటు ఉండదన్నారు. నక్సలిజం పెరిగిపోతుందన్నారు. అన్నదాతలకు ఆత్మహత్యలే శరణ్యమని భయపెట్టారు. శాపాలు, జోస్యాలు కలగలిసిన వారి అంచనాలను తలకిందులు చేసి, తెలంగాణను ఓ నమూనా అభివృద్ధిగా తీర్చిదిద్దడమే ఉద్యమం అసలు లక్ష్యం. అందులో భాగంగానే తెలంగాణ చిత్రాన్ని కేసీఆర్ విజయతీరాలకు చేర్చారు.తెలంగాణ రాష్ట్ర ఆత్మ, తెలంగాణకు మణిహారం హైదరాబాద్. నిర్దేశానికి ఎంతో కీలకమైన నగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుంది. హైదరాబాద్‌లో ఐటీ అభివృద్ధికి నాటి ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చింది. ప్రపంచ దిగ్గజాలైన గూగుల్, అమెజాన్, మైక్రోసాఫ్ట్, క్వాల్కమ్ లాంటివి వంటి ప్రధాన కార్యాలయాలను హైదరాబాద్‌లోనే నెలకొల్పాయి. రాష్ట్ర ఆదాయంలో దాదాపు 70 శాతం పైగా హైదరాబాద్ నుంచే వస్తుంది. ప్రత్యక్షంగానో, పరోక్షంగానో రాష్ట్ర ప్రజలు హైదరాబాద్‌తో సంబంధాన్ని కలిగి ఉన్నారు.తెలంగాణలో రాజకీయాలు వేగంగా మారుతున్నాయి. రాష్ట్రంలో బలపడాలని బీజేపీ ఉవ్విళ్లూరుతోంది. హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా మారుస్తేనే అది సుగమమవుతుందని కమలం పార్టీ బలంగా నమ్ముతోంది. అందుకే బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిపై కాంగ్రెస్‌తో కలిసి కుట్రలకు తెరలేపింది. రెండు జాతీయ పార్టీల కుమ్మక్కు రాజకీయాల్లో భాగంగా హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా చేయడానికి కుట్రలు పన్నుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకొని కేంద్ర పాలకులు తమ రహస్య ఎజెండాను అమలు చేస్తున్నారు.హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించడం వెనుక రహస్య ఎజెండా దాగి ఉన్నది. హైదరాబాద్ ఆదాయాన్ని ఒక్కు ప్రాంతానికే పరిమితం చేసి, మిగిలిన తెలంగాణ జిల్లాలను అంధకారంలోకి నెట్టడమే జాతీయ పార్టీల లక్ష్యం. హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా మారుస్తున్న కత్తిని తెలంగాణ మెడపై ఉంచి, రాష్ట్రంలో అశాంతి రగిలించాలంటే ఆ పార్టీలు పన్నుతున్నాయి. ఏపీ విభజన ఒక పనికిమాలిన ప్రయత్నమనేది బీజేపీ వాదన. సాక్షాత్తూ పార్లమెంట్ వేదికగా ప్రధాని మోదీ కూడా తెలంగాణపై అక్కసు వెళ్లగక్కారు. ఢిల్లీలో కుస్తీ, గల్లీలో దోస్తీ వెనుక బలమైన కుట్ర ఉంది. ఆ కుట్రలో భాగంగానే బీజేపీ అభ్యర్థులను గెలిపించడానికి కాంగ్రెస్ పార్టీ డమ్మీ అభ్యర్థులను బరిలో నిలిపింది. తద్వారా బీఆర్ఎస్‌ను బలహీనం చేయాలనేది వారి వ్యూహం. ఆ తర్వాత భవిష్యత్తులో తెలంగాణను ఇష్టం వచ్చినట్లు దోచుకోవచ్చునేది వారి ఆలోచన. అందుకే ఆ పార్టీలు కేంద్రపాలిత ప్రాంతంగా మార్చేందుకు హైదరాబాద్‌ను ఎంపిక చేశారు. బలమైన కేంద్రం.. బలహీనమైన రాష్ట్రం అనేదే ఆ రెండు పార్టీల విధానం.బీజేపీ చేస్తున్న ఈ కుట్రకు సీఎం రేవంత్‌రెడ్డి మద్దతుగా నిలుస్తున్నారు. తెలంగాణను అభివృద్ధి చేసి, అగ్రపథాన నిలిపిన కేసీఆర్‌పై కోపం, అక్కసుతోనే వారు అలా ప్రకటించారు. హైదరాబాద్‌ను మార్చేస్తే అదానీ, అంబానీ వంటి వాటికి హైదరాబాద్ అడ్డాగా మారింది.తెలుగు జాతి రక్తం, స్వేదం, కేసీఆర్ అకుంఠిత దీక్షతో హైదరాబాద్ అభివృద్ధి చెందింది. దేశాభివృద్ధిలో ఎంతో కీలకమైన హైదరాబాద్‌లో సుప్రీంకోర్టు బెంచ్ పెట్టే సోయి లేదు, కేంద్రీయ విద్యా సంస్థలు నెలకొల్పే ఆలోచన లేదు. కానీ, కేంద్రపాలిత ప్రాంతంగా చేస్తామనే ఆలోచన మాత్రం ఆ జాతీయ పార్టీలకు రావడం అత్యంత ఖండనీయం. ఇది తెలంగాణను కచ్చితంగా నమ్మించి గొంతు కోయడమే. హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతం చేస్తే కేంద్ర పన్నులు ఉంటాయి. రాష్ట్ర పన్నులుండవు. రాష్ట్ర ఆదాయం పూర్తిగా పడిపోతుంది. దీని ప్రభావం అభివృద్ధి, సంక్షేమ పథకాలపై పడుతుంది. అప్పుడు ఆ పార్టీల కండ్లు చల్లబడుతాయి.బీజేపీ చేస్తున్న ఈ కుట్రలను తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకుంటుందనుకోవడం ఆ పార్టీ అమాయకత్వమే అవుతుంది. కాంగ్రెస్ పాలకులు బీజేపీకి వంతపాడితే మరో ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడుతుంది. పోరాటాలకు మారుపేరైన తెలంగాణ సమాజం మరోసారి ఏకమవుతుంది. కుట్రదారులను తరిమికొడుతుంది.తెలంగాణ మెడపై యూటీ కత్తి ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పాటు కావాలనే ప్రజల బలమైన ఆకాంక్ష వెనుక ఓ సుదీర్ఘ చారిత్రక నేపథ్యం ఉన్నది. ఇది ఒక్క రోజులోనో, ఒక్క సంఘటనతోనో, కొద్దికాలపు వివక్షతోనో ఏర్పడిన భావన కాదు.

# కాంగ్రెస్ నిర్ణయమే కాషాయపార్టీకి సవాల్

న్యూఢిల్లీ,ఎన్నికల్లో పోటీ చేసే వారికి ముఖ్యంగా ప్రధాన పార్టీల అభ్యర్థులకు ప్రజల నాడీ అర్థమౌతుంది. రెండు మూడు నెలలు వాళ్లు క్షేత్రస్థాయిలో తిరుగుతున్నప్పుడు ప్రజల నుంచి వస్తున్న స్పందన, వాళ్లు ఏకరువు పెట్టే సమస్యలు, వారి ప్రాధాన్యాలు ఏమిటి అన్నది నేతలకు అవగతమౌతాయి. అందుకే 2004లో భారత్ వెలిగిపోతుందని బీజేపీ చేసిన ప్రచారం పనిచేయలేదు. 2004 నుంచి 2014 వరకు దేశంలో సమాచారహక్కు చట్టంతో పాలనలో పారదర్శకత కోసం కృషి చేసినా, ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఉపాధి కల్పించి అదనపు ఆదాయాన్ని సమకూర్చినా, ఆహారభద్రత చట్టం వంటి తీసుకొచ్చి అన్నార్తుల కడుపు నింపినా కుంభకోణాలు, భాగస్వామ్య పార్టీల్లో విభేదాల వంటివి యూపీఏ ప్రభుత్వాన్ని గద్దె దింపి బీజేపీకి సంపూర్ణ మెజారిటీని కట్టబెట్టాయి.

పదేళ్ల బీజేపీ పాలనలో ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. వాళ్లకు ఇచ్చిన హామీలు అమలు కాలేదు. ఫలితంగా నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, పెరిగిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ రేట్లు, రైతులు తాము పండించిన పంటలకు మద్దతు ధరల వంటివి ఈసారి ఎన్నికల్లో ప్రధానం కాబోతున్నాయి. బీజేపీ 80వ దశకం నుంచి ప్రచారం చేస్తూ ఇప్పటికీ భావోద్వేగాలతో కూడిన హిందుత్వ ప్రచారం పనిచేసే పరిస్థితి కనిపించడం లేదు.

కాంగ్రెస్ నిర్ణయంతో కషాయపార్టీలో కలవరం

ప్రజల ఆలోచన విధానాలకు అనుగుణంగా ఈసారి కాంగ్రెస్ పార్టీ తన వ్యూహాన్ని మార్చింది. ఎన్డీఏను ఎదుర్కోవాలంటే తన శక్తి ఒక్కటే సరిపోదని భావసారూప్యత కలిగిన పార్టీలతో పొత్తు పెట్టుకున్నది. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మద్దతు లేకుండా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం సాధ్యం కాదు. ఆ పార్టీకి ప్రాంతీయ పార్టీల మద్దతు ఎంత అవసరమో, ప్రాంతీయపార్టీలకు కాంగ్రెస్ పార్టీ మద్దతు అంతే అవసరం. బీజేపీని నిలువరించి కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి రావాలంటే కాంగ్రెస్ పార్టీ తీసుకునే రాజకీయ నిర్ణయాలే కీలకమని కూటమిలోని భాగస్వామ్యపార్టీల నేతలంతా అన్నారు.దానికి అనుగుణంగానే కాంగ్రెస్ పార్టీ గతంలో ఎన్నడూ లేని విధంగా 326 స్థానాల్లోనే పోటీ చేస్తున్నది. 2004 లో ఆపార్టీ 417 స్థానాల్లో పోటీ చేసింది. ఇదే అత్యల్పం. ఇప్పుడు మరో 91 స్థానాలను తగ్గించుకుని 326 స్థానాలకే పరిమితమైంది. మొత్తం 543 స్థానాల్లో 217 సీట్లను ఇండియా కూటమిలోని పార్టీలతో పొత్తుతోపాటు, కొన్నిచోట్ల స్థానిక పరిస్థితుల ఆధారంగా పోటీ దూరంగా ఉండటం వంటి వ్యూహాత్మక నిర్ణయం కాంగ్రెస్ పార్టీ తీసుకున్నది. కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న వ్యూహం సరైనదే అన్న అభిప్రాయం రాజకీయ విశ్లేషకుల నుంచి వస్తున్నది. దీనివల్ల బీజేపీ 326 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీని నేరుగా ఎదుర్కోవాలి. మిగిలిన చోట్ల ఇండియా కూటమి పార్టీలతో పోటీ పడాలి.కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయంతో కాషాయ పార్టీలో కలవరం మొదలైంది. అందుకే బీజేపీ అబ్‌కీ బార్ చార్ సౌ అని ప్రచారం చేస్తున్నా అది అంత ఈజీ కాదు కదా అధికారానికి అవసరమైన మెజారిటీ రావడం కష్టమే అన్న వాదనలు వినిపిస్తున్నాయి. ప్రశాంత్ కిషోర్ వంటి ఎన్నికల వ్యూహకర్తలు ఎన్డీఏ ఈసారి 300 పైగా సీట్లు సాధిస్తుందని చెబుతున్నా గత ఎన్నికల్లోనే 303 సీట్లు గెలుచుకున్న బీజేపీ ఈసారి చాలా చోట్ల చిన్నచిన్నపార్టీలతో పొత్తు ఎందుకు పెట్టుకోవాల్సి వస్తుందనే ప్రశ్న తలెత్తుతున్నది.

ఆ 95 చోట్ల బీజేపీ ఆధిక్యం కష్టమే

బీజేపీ 370 సీట్లు గెలుచుకోవాలంటే ఈశాన్య రాష్ట్రాల్లోనూ అధిక సీట్లు గెలుచుకోవాలి. ఈశాన్య రాష్ట్రాల్లో మొత్తం 25 సీట్లలో అస్సాం, త్రిపుర వంటి నాలుగు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నప్పటికీ మణిపూర్ కూకి, మైతేయ వర్గాల మధ్య రిజర్వేషన్ల గొడవ, కేంద్రం పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ) అంశం ఈసారి బీజేపీ సీట్లకు గండి కొట్టనున్నాయి. కేంద్ర ప్రభుత్వ విధానాలతో ఈశాన్య రాష్ట్రాల్లో శాంతిభద్రతల సమస్యలతో పాటు, సంక్షోభం నెలకొన్నది. దీనిపై కేంద్రం స్పందించలేదు. సమస్య పరిష్కారం కోసం చొరవ చూపలేదు. దీంతో అక్కడి ప్రాంతీయపార్టీలు బీజేపీ దూరంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలోరాహుల్‌గాంధీ సహా ఏఐసీసీ నేతలు ఆ ప్రాంతాల్లో పర్యటించి కాంగ్రెస్ పార్టీ అక్కడి ప్రజలకు భరోసా ఇచ్చింది.దీంతో పాటు కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయిలో పోటీ చేస్తున్న రాష్ట్రాల్లో తాను అధికారంలో ఉన్న కర్ణాటక, తెలంగాణ, హిమాచల్‌ప్రదేశ్‌లో పాటు పంజాబ్, ఛత్తీస్‌గఢ్, ఉత్తరాఖండ్, గోవాలు ఉన్నాయి. వీటితో పాటు ఈశాన్యరాష్ట్రాలైన అరుణాచల్‌ప్రదేశ్, మణిపూర్, మేఘాలయ, మిజోరం, నాగాలాండ: సిక్కింల తో పాటు 6 కేంద్ర పాలిత ప్రాంతాలున్నాయి. ఈ మొత్తం సీట్లన్నీ సుమారు 95 వరకు ఉంటాయి. ఈ స్థానాల్లో కాంగ్రెస్ ను ఎదుర్కొని బీజేపీ అధిక్యం సాధించడం అంత తేలిక కాదని తెలుస్తోంది.కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షాలతో కలిసి పోటీ చేస్తున్న యూపీ, మహారాష్ట్ర, బీహార్, తమిళనాడులలో (80-48-40-39) మొత్తం 207 స్థానాలున్నాయి. ఈ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ 52 స్థానాల్లోనే పోటీ చేస్తున్నది. అదేసమయంలో ఈ రాష్టాలో బీజేపీ యూపీ మినహా మిగిలిన రాష్ట్రాల్లో ఇతర ప్రాంతీయపార్టీలతోనే



కలిసి పోటీ చేస్తున్నది. ఎందుకంటే అక్కడ ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్నాయి. ముఖ్యంగా యూపీలో ఈసారి బీజేపీకి ఎస్పీం కాంగ్రెస్ కూటమి నుంచి గట్టి పోటీ ఎదురుకానున్నది.మహారాష్ట్రలో ఇండియా కూటమిలో (శివసేన (యూబీటీ) ంఎన్సీపీ (శరద్‌పవార్)ం కాంగ్రెస్) సీట్ల సర్దుబాటు కాషాయ పార్టీకి మింగుడు పడని అంశం. అక్కడ ఏక్‌నాథ్ శిండే, అజిత్ పవార్‌లతో పాటు, రాజ్‌ఠాకూర్ పార్టీతో పొత్తు కుదుర్చుకున్నది. అయినా అక్కడ మెజారిటీ సీట్లు దక్కించుకుంటామన్న విశ్వాసం కమలనాథుల్లో లేదు. తాజాగా మోడీ వేవ్ లేదని మహారాష్ట్రలోని అమరావతిలో బీజేపీ తరఫున పోటీ చేస్తున్ననవనీత్ రాణా వ్యాఖ్యానించినట్టు వీడియో ఒకటి వైరల్ గా మారింది.“పంచాయతీ ఎన్నికల మాదిరిగానే ఈ ఎన్నికల్లో పోరాడాలి. మధ్యాహ్నం 12 గంటల కల్లా ఓటర్ల ను బూత్ కు తీసుకుని రావాలి. మోడీ వేవ్ ఉందనే భ్రమ లో ఉండకండి. 2019 లోనూ మోడీ వేవ్ ఉన్నది. కానీ నేను స్వతంత్ర అభ్యర్థిగా గెలిచాను.” అని తన సిట్టింగ్ నియోజకవర్గం ప్రచారంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేసినట్టు సమాచారం. వీటిపై ప్రత్యర్థి పార్టీలు శివసేన (యూబీటీ), ఎన్సీపీ (శరద్ పవార్) సెటైర్లు వేస్తున్నాయి .2019 లో ఆమె ఎన్ సీపీ మద్దతు తో విజయం సాధించిన విషయం విదితమే.నవనీత్ తాజా వ్యాఖ్యల పై స్పందించిన శివసేన (యూబీటీ) సీనియర్ నేత సంజయ్ రౌత్ “బీజేపీ నేతలు బహిరంగంగా నిజాలు చెబుతున్నారని ” అన్నారు. దీన్నిబట్టి మహారాష్ట్రలో ఫలితాలు ఎలా ఉంటాయో అర్థం చేసుకోవచ్చు అంటున్నారు. బీహార్‌లో జేడీయూ, ఎల్జేపీతో కలిసి పోట చేస్తున్నది. అక్కడ కూడా నితీశ్‌కుమార్ చీటికిమాటికి కూటములను మార్చడం బీజేపీకి మైనస్‌గా మారనున్నది. అందుకే అక్కడ ఆయనను ముందుపెట్టడం లేదు. అలాగే తమిళనాడులో పీఎంకే వంటి పార్టీలతో పాటు పన్నీర్ సెల్వం లాంటి వారికి మద్దతు ఇస్తూ నాలుగు సీట్లైనా దక్కించుకోవాలని బీజేపీ యత్నిస్తున్నది.

మూడోసారి అధికారం కోసమే ఆరాటం

కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయిలో పోటీ చేస్తున్న 95 స్థానాలతో పాటు ఇండియా కూటమిలోని కీలక భాగసామ్య పార్టీలతో కలిసి పోట చేస్తున్న పెద్ద రాష్ట్రాల్లోని 207 స్థానాలతో కలిపి 300పైగా సీట్లలో బీజేపీకి పెద్ద సవాల్ ఎదురుకానున్నది. వీటన్నింటికి తోడు సోషల్ మీడియాలో కాంగ్రెస్, బీజేపీ మ్యానిఫెస్టోలపై జాతీయ స్థాయిలో వివిధ మీడియా సంస్థలు ప్రజల అభిప్రాయాలు తెలుసుకుంటున్నాయి. యూత్ అంతా మావైపే ఉంటారని భావిస్తున్న బీజేపీకి వాళ్లే ప్రశ్నలు సంధిస్తున్నారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో 6 ఏళ్ల నుంచి మొదలు 90 వృద్ధుల వరకు భరోసా ఇచ్చే అంశాలున్నాయి.కానీ బీజేపీ మ్యానిఫెస్టోలో కొత్త అంశాలు లేకపోగా పదేళ్లుగా ఇచ్చిన హామీలకే దిక్కులేదు. ఇక మోడీ గ్యారెంటీ అంటూ ఆ పార్టీ విడుదల చేసిన 2024 సంకల్ప పత్రంపై ప్రజలు పెదవి విరుస్తున్నారు. బీజేపీ పదేళ్ల కాలంలో పాలనపై దృష్టి సారించకుండా కాంగ్రెస్ పార్టీని పూర్తిగా బలహీనపరిచి, ప్రాంతీయపార్టీలను చీల్చి ఒకే పార్టీ- ఒకే ఎన్నిక విధానానికి అమలు చేయడానికి అన్ని చేసిన ప్రయత్నాలు బెడిసికొట్టాయి. అవే ఇప్పుడు బీజేపీకి ప్రతిబంధకంగ మారనున్నాయి. మళ్లీ మోడీ అధికారంలోకి వస్తే దేశంలో అనేక సంక్షోభాలు తలెత్తుతాయనే అభిప్రాయం ప్రజల్లో ఉన్నది.ఆ పార్టీ వాట్సప్ యూనివర్సిటీ ద్వారా ప్రచారం చేస్తున్నఅనుకూల పరిస్థితులు లేవు. బీజేపీకి గెలుస్తామన్న నమ్మకం లేకనే లక్షకు పైగా మెజారిటీతో గెలిచిన సిట్టింగ్ ఎంపీలను సైతం మార్చిందని, ఇదంతా మూడోసారి అధికారాన్ని నిలబెట్టుకోవడాని చేసిన ప్రయత్నమే తప్ప దానితో ప్రయోజనం ఉండకపోవచ్చు అని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. మోడీ వేవ్ సమయంలోనే ఆ పార్టీ అనేక రాష్ట్రాల్లో అధికారాన్ని కోల్పోయింది.ఈ పదేళ్ల కాలంలో ఆయన ఛరిష్మా మరింత తగ్గిపోయింది. అందుకే 400 సీట్లతో మరోసారి అధికారంలోకి వస్తామని ఆపార్టీ నేతలు చెబుతున్న మాటలన్నీ మేకపోతు గాంభీర్యమే. బెంగాల్ సీఎం మమతాబెనర్జీ సవాల్ చేసినట్టు ముందు 200 సీట్లు గెలిచి చూపించండి అన్నదే నిజమైనా ఆశ్చర్యపోనక్కర లేదంటున్నారు. ఈసారి ఎలాగైనా కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వాన్ని దించి ఇండియా కూటమిని అధికారంలోకి తీసుకురావడానికి కాంగ్రెస్ పార్టీ తీసుకున్న కాషాయపార్టీకి పెద్ద సవాల్‌గా మారనున్నది.

# ప్రైవేట్ వ్యక్తులకు భూములా?



న్యూఢిల్లీ,పర్యావరణపరంగా అత్యంత విలువైన భూములను పరిరక్షించడంలో తెలంగాణ అధికారులు తమ బాధ్యతలను విస్మరించారని సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇదే తెలంగాణ హైకోర్టు వెలువరించిన తీర్పును తప్పుపడుతూ, దీనిని కొట్టివేసింది. తెలంగాణలోని వరంగల్ ఏర్పాటు 106 ఎకరాలకు పైగా స్థలాలను ప్రైవేటుపరం చేయడం, దీనికి ఎటువంటి పత్రాలు ఆధారాలు లేకుండానే ఓ వ్యక్తికి అత్యంత ఉదారంగా కట్టబెట్టడం దారుణం అని, హైకోర్టు ఔదార్యపు కానుక అయిందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. అడవుల పట్ల మన వైఖరిలో అత్యంత తీవ్ర స్థాయిలో మార్పు రావాల్సి ఉంది , అడవుల పట్ల వ్యక్తి కేంద్రీకృత దృక్పథం పాటించడం కుదరదు. పర్యావరణ ప్రాధాన్యత లనే దాని గురించి ఆలోచించాల్సి ఉందని న్యాయమూర్తులు ఎంఎం సుందరేష్, ఎస్వీఎన్ భట్తో ధర్మాసనం తెలిపిం ది. మనిషి తప్పనిసరిగా ఇప్పుడు అడవులు, నదీనదాలు, భూములు సరస్సులు చెట్లూ చేమల పరిరక్షణకు నడుం బిగించాల్సిన అవసరం ఉంది. జనాభా ఏటేటా పెరుగుతున్న ముప్పు వాటిల్లుతోంది. ఇదే దశలో విలువ పక్కనపెడితే పర్యావరణ కోణంలో అత్యంత కీలకమైన ప్రాంతంలోని ఓ ప్రైవేటువ్యక్తికి సొంత ఆస్తిగా కట్టబెట్టడం,దీనికి హైకోర్టు సానుకూల తీర్పు ఇవ్వడం ఎంతవరకూ సబబు ? అని ప్రశ్నించారు. అనుభవించే హక్కు ఏ ఒక్కరి సొంతం ఎట్లా అవుతుంది? వరంగల్ చేరిన మహమ్మద్ అబ్దుల్ ఖాసీం దివంగతులు అయ్యారు. ఆయన వారసులు ప్రతినిధులు కొందరు తామే 106 ఎకరాల భూమికి వారసులమని, ఇవి రహస్యభూములు కావని హైకోర్టుకు వెళ్లారు. కేసు పూర్వాపరాల విచారణ తరువాత హైకోర్టు అంతకు ముందటి భూముల రికార్డుల నిర్ధారణ క్రమాన్ని పక్కకు పెట్టి , బంధువుల రివ్యూ పిటిషన్‌కు అనుకూలంగా స్పందించింది. ఈ భూమి భూమి కాదని, దివంగత ఖాసీం వారసులకే చెందుతుందని చెప్పారు. వీరిదే భూమి అని తీర్పు వెలువరించింది.హైకోర్టు తీర్పునకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు ఆమోదించింది. అయితే భూమిగానే దీనిని పరిరక్షించాల్సి ఉంటుందని, అయినా అధికారుల కుభూముల పరిరక్షణ సంగతి తెలియదా? అని ప్రశ్నించింది. అభయారణ్యంగా భూమిని , డిక్రీ తరువాత కూడా సరైన విశ్వసనీయ పత్రాల పేరుతో హైకోర్టు ఈ భూమి విషయంలో వెలువరించడం పరిధిని అడ్డుకోవడం లేదని సుప్రీం మండిపడింది.హైకోర్టు ఈ విధంగా ఎందుకు స్పందించిందనేది తమకైతే తెలియడం లేదని. కాగా ఇదిభూమి అని ప్రభుత్వ అధికారులు ట్రయల్ కోర్టులలో , హైకోర్టులలో తెలంగాణ ప్రభుత్వం రుజువుచేసేందుకు ప్రయత్నించారు. అయితే ఈ దశలో వివాదాస్పదమైన భూమి విషయంలో హైకోర్టు విధి నిర్వహణలో నిర్లక్షం వహించిన కొందరు అధికారుల వల్ల చివరికి రివ్యూలో ఈ తీర్పు వెలువరించడం, వ్యక్తులకు నివాస భూములు ధారాదత్తం చేయడానికి వీలు కల్పించడం కోసం అనుచితమే ధర్మాసనం ప్రదర్శించడం. హైకోర్టు తీర్పును సుందరేష్ తమ కొట్టివేశారు. 60 పేజీల సమగ్ర తీర్పు వెలువరించారు. తీర్పు తప్పుల తడక, చట్టబద్ధత లేదని, పలు న్యాయ తప్పిదాలు ఉన్నాయని ఇందులో పేర్కొన్నారు. ఏది ఏమైనా రివ్యూ పిటిషన్ల కోసం న్యాయస్థానాలకు పరిమిత

# తనకోపమె తన శత్రువు !

తిరుమల, కోపాన్ని మనసు నుంచి తొలగించుకొనేందుకు మనిషికి నిరంతర సాధన అవసరం. వసిష్ఠుడి మీద కోపంతో విశ్వామిత్రుడు ఘోర తపస్సు చేశాడు. పరమశివుడు ప్రత్యక్షం కాగా ధనుర్వేద రహస్యాలను బోధించమని కోరతాడు. శివుడు అంగీకరించి అన్ని అస్త్ర విద్యలను సిద్ధింప జేస్తాడు. ఆ అస్త్రాలను వసిష్ఠుడిపై ప్రయోగించగా ఆయన తన తపశ్శక్తితో వాటిని నిలువరిస్తాడు. క్షత్రియుడిగా ఉండి బ్రహ్మర్షిని జయించడం కష్టమని విశ్వామిత్రుడు తెలుసుకుంటాడు. బ్రహ్మర్షిగా మారడానికి దీర్ఘకాలం తపోదీక్ష వహిస్తాడు. బ్రహ్మ ప్రత్యక్షమై బ్రహ్మర్షిత్వాన్ని పొందావని చెప్పినా అతడిలో పూర్తిగా సంతోషం కలగదు. వసిష్ఠుడితో 'బ్రహ్మర్షీ!' అని పిలిపించుకోవాలని ఉందన్న కోరికను తెలియజేస్తాడు. వసిష్ఠుడు అలాగేనని పలుకుతాడు. అయితే ఆయన పూర్తిగా క్రోధాన్ని విడిచిపెట్టాడో లేదో తెలుసుకోవాలనే ఉద్దేశంతో విశ్వామిత్రుడు తనవద్దకు వస్తేనే బ్రహ్మర్షీ అని పిలుస్తానని చెబుతాడు. విశ్వామిత్రుడు వసిష్ఠుడి వద్దకు వెళ్లగా ఎందుకు వచ్చావంటూ ప్రశ్నించి దూరంగా పొమ్మంటాడు. ఆయన వెళ్లబోతుండగా మరలా రమ్మంటాడు. ఇలా పదేపదే చేసినా విశ్వామిత్రుడి ముఖంలో ప్రశాంతత చెదరకపోయేసరికి నిజంగానే బ్రహ్మర్షివయ్యావంటూ అభినందిస్తాడు. పతన హేతువైన క్రోధాన్ని గెలిచి చూడు, నువ్వే విశ్వామిత్రుడివవుతావు. అందుకే మనలో ఉన్న క్రోధాన్ని జయిస్తే..ప్రపంచాన్ని జయించడమే కాదు..భగవంతుడినీ జయించవచ్చు.

# ఎక్సైజ్ దందాపై విజిలెన్స్!

హైదరాబాద్ : ఎక్సైజ్ శాఖలో కొందరు అధికారుల అవినీతిపై విజిలెన్స్ శాఖతో పాటు ఏసీబీ దృష్టిసారించింది. ప్రభుత్వానికి అందిన ఫిర్యాదుల మేరకు విజిలెన్స్, ఏసీబీ శాఖలు ఎక్సైజ్ శాఖ అధికారుల అవినీతి చిట్టాను రూపొందించే పనిలో పడ్డాయి. ఈ నేపథ్యంలోనే 2017 నుంచి 2022 వరకు జరిగిన అవినీతిపై ఈ రెండు శాఖలు నజర్ పెట్టాయి. అందులో భాగంగా ఈ ఐదేళ్ల కాలంలో 10 మంది అధికారులు అవినీతికి సంబంధించి పూర్తి స్థాయి నివేదికను విజిలెన్స్ శాఖ తయారు చేసినట్లు సమాచారం. ఈ నివేదికను రెండు, మూ డురోజుల్లో ప్రభుత్వానికి అందజేయనున్నట్టుగా తెలిసింది. అయితే ఈ విచారణలో విస్తుపోయే నిజాలు వెలుగుచూసినట్టుగా తెలిసింది. 2017 నుంచి 2022 సంవత్సరంలో ఎక్సైజ్ శాఖకు అ న్నీ తానై వ్యవహారించిన ఓ ఐఎస్ అధికారికి త మ గురుభక్తిని చాటుకోవడానికి కొందరు అధికారులు 13 ఎకరాల వ్యవసాయ భూమిని కూడా గిఫ్ట్‌గా ఇచ్చినట్లు తెలిసింది. ఆయన ఆ శాఖకు ప్రిన్సిపల్ సెక్రటరీగా వ్యవహారించడంతో ఈ ఐదు సంవత్సరాల కాలంలో 10 మంది అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను మరిచి ప్రభుత్వానికి రావాల్సిన సొమ్మును అందినకాడికి దండుకున్నట్టుగా విజిలెన్స్ విచారణలో తేలింది.ఈ ఐదేళ్ల కాలంలో ఉన్నతాధికారి ఎక్సైజ్ శాఖలో ఎలాంటి పదోన్నతులు కల్పించకుండా అధికారులతో ఈ అవినీతి దందాకు గురైనట్లు తేలింది. ఈ ఐదు సంవత్సరాల కాలంలో చాలామందికి పదోన్నతులు రాబడుతూ వారంతా పదవీ విరమణ అలాగే రావడం ఈ ఉన్నతాధికారి వల్లేనని పలువురు ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. ఇలా తనకు నచ్చిన వారికి ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారి మూడు, నాలుగు బాధ్యతలను అప్పగించి అందినకాడికి దండుకున్నట్టుగా విజిలెన్స్ విచారణలో తేలడం విశేషం. ఈ ఐదు సంవత్సరాల కాలంలో ఈ అధికారులంతా ప్రిన్సిపల్ సెక్రటరీకి నమ్మినబంటుగా ఉండటంతో పాటు అందినకాడికి వసూళ్లు చేసినట్లు సమాచారం. ఈ వసూళ్లలో భాగంగా ఒక్కో అధికారి ప్రతినెల రూ.50 నుంచి రూ.70 లక్షలకు వసూళ్లకు పాల్పడినట్లు తెలిసింది. దీంతోపాటు ఆ ప్రిన్సిపల్ సెక్రటరీకి 13 ఎకరాల వ్యవసాయ భూమిని సైతం ఈ అధికారులు గిఫ్ట్‌గా అందించినట్లు సమాచారం.

అప్పుడు, ఇప్పుడు అన్నీ తానై

ఈ అధికారి అప్పుడు, ఇప్పుడు అన్నీ తానై ఈ శాఖను ముందుకు నడిపిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. 2017 నుంచి 2022 వరకు ఈ అధికారి డైరెక్టర్‌గా, అడిషనల్ కమిషనర్‌గా, జెసి ఎన్‌ఫోర్స్‌మెంట్ (డిస్టలరీ), అకాడమీ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆయన ఆదాయం నెలకు రూ.50 నుంచి రూ.70 లక్షల వరకు ఉన్నట్టు విజిలెన్స్ విచారణలో తేలింది. దీంతోపాటు 19 డిపోల నుంచి నెలకు రూ.2 నుంచి రూ.3లక్షలు వసూలు చేసి వాటిని పంచినట్లుగా తెలిసింది.

ఆయనకు 5 బాధ్యతలురూ.45 లక్షల ఆదాయం

ఈ అధికారి ఐదు బాధ్యతలను నిర్వర్తించారు. అందులో ఖమ్మం జిల్లా డిసిగా, అదే జిల్లా ఎసిగా, నల్లగొండ (ఎసిగా), రంగారెడ్డి (ఎసిగా), నల్లగొండ (డిసి)గా ఆయన 5 బాధ్యతలను నిర్వర్తించగా ఆయన నెల ఆదాయం రూ.45 లక్షలుగా ఉందని విజిలెన్స్ అధికారులు పేర్కొన్నారు.

ఈ అధికారికి రెండు బాధ్యతలు

మరో అధికారి రెండు బాధ్యతలను నిర్వర్తించారు. ఆయన ఆదాయం నెలకు రూ.40 లక్షల వరకు ఉన్నట్టుగా సమాచారం. అప్పుడు ఆయన మహబూబ్‌నగర్ డిసి, రంగారెడ్డి డిసిగా బాధ్యతలను నిర్వర్తించారు.

మూడు ఉద్యోగాలురూ.20 లక్షల ఆదాయం

ఈ అధికారి సికింద్రాబాద్ ఈఎస్‌గా, హైదరాబాద్ ఈఎస్‌గా, డిడి వింగ్‌లకు ఇన్‌చార్జి బాధ్యతలను నిర్వర్తించగా ఈయన ఆదాయం నెలకు రూ.20 లక్షల విచారణలో బయటపడింది.

అప్పటి ప్రిన్సిపల్ సెక్రటరీకి అతి సన్నిహితంగా

ఈ అధికారి అప్పటి ప్రిన్సిపల్ సెక్రటరీకి అతి సన్నిహితంగా మెలగడంతో పాటు పలు అవినీతి దందాలకు పాల్పడినట్లుగా విజిలెన్స్ విచారణలో తేలింది. అప్పుడు ఆయన 5 బాధ్యతలను నిర్వర్తించగా అందులో ఎస్టీఎఫ్ (ఎసి)గా, అడ్మిన్ (ఎసి)గా, డిస్టలరీ (ఎసి)గా, డిస్టలరీ (జెసి)గా విధులను నిర్వర్తించడంతో పాటు ఆయన ఆదాయం రూ.60 నుంచి రూ.70 లక్షల వరకు ఉంది.

నాలుగు బాధ్యతలురూ.30 లక్షలు

ఈ అధికారి కూడా అవినీతి సొమ్మును 5 ఏళ్లలో బాగా వెనుకేసినట్లుగా విజిలెన్స్ విచారణలో తేలింది. ఆ సమయంలో ఈ అధికారి నాలుగు బాధ్యతలను నిర్వర్తించి నెలకు రూ.30 లక్షల వరకు వెనుకేసుకున్నట్టుగా సమాచారం. నిజామాబాద్ (డిసి)గా, నిజామాబాద్ (ఎసి)గా, ఆదిలాబాద్ (డిసి)గా, ఆదిలాబాద్ (ఎసి)గా ఆయన విధులను నిర్వర్తించారు.

ఈయనకు మూడు జిల్లాలో అదనపు బాధ్యతలు

ఈ అధికారి మూడు జిల్లాలో అదనపు బాధ్యతలను నిర్వర్తించారు. అందుకు ఆయనకు ప్రతిఫలంగా నెలకు రూ.45 లక్షలను అక్రమంగా సంపాదించారు. సంగారెడ్డి (ఈఎస్‌గా) నగర్ ఇన్‌చార్జీ (ఎస్ఐ)గా, నాగర్‌కర్నూల్ (ఈఎస్)గా, ప్రధాన తాత్కాలిక అడ్మిన్ (ఎసి)గా ఆయన బాధ్యతలను నిర్వర్తించారు.

7లుబాధ్యతరూ.50 లక్షల ఆదాయం

ఈ అధికారి కూడా మూడు జిల్లాలో 7 అదనపు బాధ్యతలను నిర్వర్తించి అందినకాడికి దండుకోవడం విశేషం. మహబూబ్‌నగర్ (ఏఈఎస్)గా, మహబూబ్‌నగర్ (ఈఎస్)గా, గద్వాల (ఈఎస్)గా, వనపర్తి (ఈఎస్)గా, వనపర్తి (ఏఈఎస్)గా, నారాయణపేట్ (ఈఎస్)గా, మహబూబ్‌నగర్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఏఈఎస్)గా ఆయన విధులను నిర్వర్తించారు. ప్రతినెల రూ.40 నుంచి రూ.50 లక్షల వరకు వెనుకేసుకున్నట్టు విజిలెన్స్ గుర్తించింది.

డ్రగ్స్ కేసులో కోట్లలో వసూళ్లు

ఈ అధికారి కూడా ప్రిన్సిపల్ సెక్రటరీకి ముఖ్య అనుచరుడని విచారణలో తేలింది. ఆ సమయంలో ఈ అధికారి హైదరాబాద్ ఎన్‌ఫోర్స్‌మెంట్

# విభజన 'హామీల్లో' కేంద్రం విఫలం

హైదరాబాద్, రాష్ట్ర విభజన సందర్భంగా తెలంగాణకు రావాల్సిన హామీలు అమలు చేయడంలో కేంద్రంలోని బీజేపీ సర్కారు పూర్తిగా విఫలమైంది. పార్లమెంటులో ప్రకటించిన ఈ హామీలు దశాబ్దకాలం పూర్తైయినా అమలుకునోచుకోలేదు. కాలపరిమితి ముగిసినందున ఈ హామీలు అటకెక్కినట్లేనా? అనే అనుమానం వ్యక్తమవుతోంది. విభజన హామీల అమలుపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పదేళ్లుగా కనబరుస్తున్న నిర్లక్ష్యంపై విపక్షపార్టీలు కన్నెర్ర చేస్తున్నాయి.పార్లమెంట్ ఎన్నికల వేళ ఎజెండాగా మారి తెలంగాణ ప్రజలకు ఆయుధంగా మారనున్నది. ఇప్పుడిప్పుడే ఈ డిమాండ్ మరోసారి తెరపైకి వస్తోంది. రానున్న రోజుల్లో బీజేపీని నిలదీస్తూ ఇబ్బందికి గురిచేసే అవకాశం ఉంది. విభజన హామీలకే దిక్కులేదంటూనే, పదేండ్ల పాలనలో రాష్ట్రానికి ఒరిగిందేమీలేదంటున్నారు. ప్రచారం సందర్భంగా బీజేపీకి ఈ అంశం ఇబ్బందిగా మారనున్నది. దశాబ్దకాలం అధికారంలో ఉండి అమలు చేయని బీజేపీ కొత్తగా తెలంగాణకు ఒరగబెట్టేదేమీలేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఈ విమర్శలు రాష్ట్రంలో బీజేపీ పురోగతికి అడ్డంకిగా మారుతోందని ఆ పార్టీ నేతల్లో అప్పుడే ఆందోళన ప్రారంభమైంది. తాజాగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ అంశాన్ని కరీంనగర్ వేదికగా లేవనెత్తారు. ఇదే అంశంపై ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. విభజన హామీల్లో మూడు ముఖ్యమైనవి ఈ జిల్లా ప్రగతికి, పురోభివృద్ధికి దోహదం చేసేవి అయినందున కొంత ఈ జిల్లాలో సెంటిమెంటుగా మారింది. పదేళ్ళుగా జిల్లాలో వివిధ రూపాల్లో ఈ అంశాన్ని అన్ని రాజకీయ పక్షాలు లేవనెత్తుతున్నాయి.రాష్ట్ర బీజేపీ అధ్యక్షునిగా, కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి, ఆ పార్టీ ఎంపీలైన బండి సంజయ్, లక్ష్మణ్, అర్వింద్, సోయంబాపురావులు ఏం చేశారని ప్రశ్నిస్తున్నారు. రాష్ట్ర బీజేపీ నేతలు తెలంగాణ ప్రయోజనాలు కేంద్రం ముందు తాకట్టుపెట్టారనే ఆరోపణలున్నాయి. ఒకరిద్దరు తప్ప ఈ నాయకులంతా ఈ ఎన్నికల్లో పోటీ నిలవడం ఇప్పుడు పరీక్షగా మారింది. బీజేపితో పాటు నిన్నటి వరకు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆరెస్ ఈ హామీలు సాధించడంలో వైఫల్యం చెందిందనే విమర్శలున్నాయి. మొన్నటి వరకు ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ రాష్ట్రంలో అధికార పార్టీగా మారినందున ఏ మేరకు సాధిస్తుందోననే చర్చ ఉంది.

విభజన హామీల్లో కేంద్రం వైఫల్యం

విభజన హామీల్లో అనేక అంశాలున్నాయి. రాష్ట్ర పురోగతితో ముడిపడి ఉన్నాయి. ఇందులో మూడు ప్రధాన డిమాండ్లు ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించినవి కావడం గమనార్హం. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు, ములుగులో గిరిజన యూనివర్సిటీ, బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం విభజన హామీలల్లో ఉమ్మడి జిల్లాకు చెందినవి ఉన్నాయి.

కోచ్ ఫ్యాక్టరీని అటకెక్కించి మోదీ వ్యాగన్ వీల్ ఫ్యాక్టరీని తెరపైకి తెచ్చి జిల్లా ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నంచేసినప్పటికీ ఎవరూ అంగీకరించలేదు. ఇటీవల గిరిజన యూనివర్సిటీకి అనుమతించారు. రాష్ట్ర ప్రభుత్వం 331 ఎకరాల భూమిని కేటాయించగా, కేంద్రం పదేండ్లు పండబెట్టి ఎన్నికల సందర్భంగా ప్రకటనలు చేశారు. ఉక్కు పరిశ్రమను తుక్కులో చేర్చారు.

ప్రాజెక్టుకు జాతీయ హోదా

తెలంగాణలో ఒక నీటిపారుదల ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలని స్పష్టంగా ఉన్నది. కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుల్లో దేనికి జాతీయ హోదా ప్రకటించలేదు. కొత్తగా రాష్ట్రం ఏర్పడిన తర్వాత నీటి వాటాలను ఇంకా తేల్చలేదు. తాత్కాలిక కేటాయింపులనే ఇప్పటికీ కొనసాగిస్తున్నందున తెలంగాణకు నష్టం వాటిల్లుతోంది. తెలంగాణకు సగం వాటా రావాల్సి ఉండగా పరిష్కారం పదేండ్లుగా పడకేసింది.

వెనుకబడిన జిల్లాలకు నిధులు

రాష్ట్రంలోని వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి ఏటా రూ.450 కోట్లు ఇస్తామని




కేంద్రం హామీ ఇచ్చింది. తొమ్మిదేండ్లలో కేవలం నాలుగేండ్లకు మాత్రమే నిధులు ఇచ్చింది. ఇంకా 2014-15, 2019-20, 2021-22, 2022-23కు సంబంధించిన ఐదేండ్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. షెడ్యూల్ 9, 10 లోని సంస్థల విభజన తొమ్మిదేండ్లయినా ఎటూ తేలలేదు. చర్చలు, కమిటీలు, కాలయాపనలు తప్ప ఒరిగిందేమీ లేదు. 2014-15లో తెలంగాణకు రావాల్సిన సీఎస్ఎస్ నిధులు రూ.495 కోట్లు వెనక్కిరాలేదు. ఐటీఐఆర్‌ను పథకాన్ని రద్దు చేశారు. సాఫ్ట్ వేర్ టెక్నాలజీ పార్కుల్లో వివక్ష, వైద్య కళాశాలలు, నవోదయ, ఐఐఎం లాంటి విద్యా సంస్థలను కేటాయించడంలో నిర్లక్ష్యం వహించారు. ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాలను ఏపిలో ఏకపక్షంగా కలిపారు.

వైఫల్యానికి మోదీదే బాధ్యత

విభజన హామీల వైఫల్యానికి ప్రధాని మోదీని రాష్ట్ర రాజకీయ పక్షాలు టార్గెట్ చేస్తున్నాయి. హామీల అమలులో ప్రధానిగా నిర్లక్ష్యం చేసినందున ఆ పార్టీకి వ్యతిరేకంగా మారనున్నది. ఎన్నికల నేపథ్యంలో విభజన హామీలు మరోసారి ఎజెండాపైకి వచ్చాయి. ప్రజలను వంచించిన బీజేపీ ఇప్పుడు ఏ మొఖం పెట్టుకుని ప్రజల వద్దకు వస్తుందని ప్రశ్నిస్తున్నారు. రాష్ట్ర బీజేపీ నేతలు కిషన్ రెడ్డి, లక్ష్మణ్, బండి సంజయ్ తదితరులు మౌన ప్రేక్షపాత్ర వహిస్తున్నారని విమర్శిస్తున్నారు.

బీఆర్ఎస్ తీరు పై విమర్శ

పదేండ్ల పాలనలో బీఆర్ఎస్ ఎనిమిదేళ్ళు బీజేపీతో అంటకాగి విభజన హామీలు సాధించడంలో విఫలమయ్యారు. చివరి రెండేండ్ల మాత్రమే బీజేపీని బహిరంగంగా విమర్శిస్తున్నారు. ఎన్నికలొచ్చినపుడు ఎజెండా మార్చి ఆ తర్వాత కోల్డ్ స్టోరేజీలో పెట్టడం తప్ప చేసిందేమీలేదు.

కాంగ్రెస్ పై పెరిగిన బాధ్యత

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినందున కాంగ్రెస్ కేంద్రంపై ఒత్తిడితేవాలని కోరుతున్నారు. కేంద్రంలో అధికారంలోకి వస్తే విభజన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంలో కాంగ్రెస్ స్పష్టతనివ్వాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.

విపక్ష పార్టీల విమర్శ

విభజన హామీల అమలు కాలపరిమితి ముగిసినందున భవిష్యత్తులోనేనా అమలు చేస్తారా? లేదా? అనే గ్యారంటీ పోయింది. రాష్ట్ర అభివృద్ధి, ఉపాధికి దోహదం చేసే ఈ ప్రధాన హామీలిప్పుడు త్రిశంకు స్వర్గంలో ఉన్నాయి. వీటిపట్ల నిర్లక్ష్యం చేసిన బీజేపీని ఎన్నికల్లో ప్రశ్నించాలని విపక్షాలు భావిస్తున్నాయి.బీజేపీ రాష్ట్ర నేతలు మౌనం వహించడం వల్ల కూడా నష్టంవాటిల్లిందంటున్నారు. హామీలు అమలుచేయని బీజేపిని క్షేత్ర స్థాయిలో నిలదీయాలని పార్టీలు ప్రణాళికలు రచిస్తున్నాయి. బి ఆర్ ఎస్, కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, సి పిఐ ఎంఎల్ పార్టీలతోపాటు ప్రజాసంఘాల నాయకులు విభజన హామీలపై ప్రశ్నిస్తున్నారు. హామీలు అమలు చేయకుండా ప్రజలను వంచిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏ ముఖం పెట్టుకొని ప్రధాని ఓట్లు అడుగుతారని, ఇప్పటికైనా విభజన హామీల పట్ల స్పష్టమైన ప్రకటన చేయాలంటూ డిమాండ్ చేస్తున్నారు.

# పోస్టల్ బ్యాలెట్ల అందచేతలో నిర్లక్ష్యం

అమరావతి,పోస్టల్ బ్యాలెట్ ఓట్లకు తగిన ఏర్పాట్లు చేయడం లేదంటూ ఎస్ఈసీకి టీడీపీ నేత వర్ల రామయ్య లేఖ రాశారు. ఎన్నికల డ్యూటీలోని ప్రభుత్వ ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ఫామ్‌లు అందించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ల వినియోగంపై నేటికి ఎటువంటి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయలేదన్నారు. జిల్లా ఎన్నికల అధికారి ఒక నోడల్ అధికారిని ఏర్పాటు చేసి ఫామ్-12 ఇవ్వాలని, పూర్తి చేసిన వాటిని స్వీకరించాలని ఎన్నికల కమిషన్ స్పష్టంగా పేర్కొన్నారు. పోలీసు అధికారులు అప్లై చేసుకునే ఈడీసీ/పీబీ ధరఖాస్తులకు నోడల్ అధికారి తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు. పోలీసులు పోస్టల్ బ్యాలెట్ అప్లికేషన్లను సంబంధిత ఆర్ఓలకు పంపేందుకు కూడా నోడల్ అధికారులు సహకరించాలన్నారు. ఎన్నికల సంఘం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ కొంతమంది ఆర్ఓలు ఫామ్ -12లు విధుల చేయటం లేదని లేఖలో తెలిపారు. నేటికీ పోస్టల్ బ్యాలెట్లకు సంబంధించి చాలా చోట్ల తగిన ఏర్పాట్లు చేయలేదన్నారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనలు అనుసరించి పోస్టల్ బ్యాలెట్ ఫామ్‌లు అందించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని కోరారు. ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని వర్ల రామయ్య లేఖలో పేర్కొన్నారు.

# జనం బెంబేలు...

హైదరాబాద్, తెలంగాణలో భానుడు ఉగ్రరూపం దాలుస్తున్నాడు. ఉదయం 8 గంటల నుంచే వేడి ఎక్కువవుతోంది. అక్కడక్కడా జల్లులు పడ్డా, అకాల వర్షాలతో తాత్కాలిక ఉపశమనం కలిగినా ఎండవేడిమి మాత్రం తగ్గడం లేదు. కొన్నిచోట్ల మబ్బులు పట్టినా వేడిమి తగ్గడం లేదు. రాష్ట్రంలో వడదెబ్బకు గురై పలువురు మృత్యువాత పడ్డారు. రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం రామారావుపల్లిలో మట్టం గంగారాం (42), కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మొలంగూర్ లో పూదరి కనకయ్య (70), కుమురం భీం జిల్లా కౌటాల మండలం జనగాంలో వేలాది మధుకర్ (24), జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల కేంద్రంలో కావలి వెంకటమ్మ (60), ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం దస్నాపూర్ పంచాయతీ దస్నాపూర్ గూడలో కనకే వెస్లీ (45) వడదెబ్బకు గురై ప్రాణాలు కోల్పోయారు. అలాగే, మహబూబ్ నగర్ జిల్లా కోయిల్ కొండ మండలం నల్లవెల్లి గ్రామానికి చెందిన కావలి నీలకంఠం (32) పిడుగుపాటుతో మృతి చెందారు. అన్ని జిల్లాల్లో 41 నుంచి 44 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నెల 21న గద్వాల, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, వనపర్తి జిల్లాల్లో.. ఈ నెల 22న ఆ జిల్లాలతో పాటు హైదరాబాద్, కామారెడ్డి, వికారాబాద్, రంగారెడ్డి, సిరిసిల్ల, పెద్దపల్లి, నిజామాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, కరీంనగర్, జగిత్యాల జిల్లాల్లో 40 డిగ్రీల లోపు ఉష్ణోగ్రత అవకాశం ఉందని ఎల్లో అలర్ట్ జారీ చేసింది. 20, 21 తేదీల్లో పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. అటు, ఏపీలోనూ వడగాల్పులు తీవ్ర రూపం దాలుస్తున్నాయి. సాధారణం కంటే 3 - 6 డిగ్రీల అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రానున్న 2 రోజుల్లో ఉష్ణోగ్రతలు, వడగాల్పులు మరింత తీవ్రం కానున్నాయి. అదే సమయంలో ద్రోణి ప్రభావంతో కొన్ని చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. గురువారం అత్యధికంగా అల్లూరి జిల్లా ఎర్రంపేట, పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడల్లో 45.8 డిగ్రీల ఉష్ణోగ్రత రికా÷ర్డయ్యింది. శుక్రవారం 91 మండలాల్లో తీవ్ర వడగాల్పులు, 245 మండలాల్లో వడగాల్పులు వీయనున్నాయి. శనివారం 29 మండలాల్లో తీవ్ర వడగాల్పులు, 215 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశాలున్నాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. ఇకపోతే 6 జిల్లాల్లో రికార్డు స్థాయిలో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అత్యధికంగా నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం, మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలాల్లో 45.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఏప్రిల్ నెలకు సంబంధించి గత పదేళ్లలో ఇదే అధిక ఉష్ణోగ్రత కావడం గమనార్హం. నల్గొండ, ఆదిలాబాద్ జిల్లాలను మినహాయిస్తే మిగిలిన జిల్లాల్లో ఏప్రిల్ నెలలో 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు తాకడం కూడా ఇదే మొదటిసారి. అటు, 5 జిల్లాల్లో 44.9 డిగ్రీలు, 4 జిల్లాల్లో 44.8 డిగ్రీలు నమోదయ్యాయి. సగటున 2 నుంచి 4 డిగ్రీల సెల్సియస్ మేర అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్న దృష్ట్యా ప్రజలు అల్లాడుతున్నారు. ఇప్పుడే ఇలా ఉంటే మేలో పరిస్థితి ఏంటనే ఆందోళన వ్యక్తం అవుతోంది. గురువారం 6 జిల్లాల్లోని 17 మండలాల్లో వడగాలులు వీచాయి. సూర్యాపేట జిల్లా మఠంపల్లి, పాలకీడు, నూతన్ కల్, మునగాల, నల్గొండ జిల్లా అనుముల హాలియా, నాంపల్లి, తిరుమలగిరి (సాగర్), భద్రాద్రి జిల్లా సుజాతనగర్, కొత్తగూడెం, చంద్రుగొండ, వరంగల్ లోని ఖిల్లా వరంగల్, దుగ్గొండి, చెన్నారావుపేట, సిద్దిపేట జిల్లాలోని ధూల్ మిట్ట, సిద్దిపేట పట్టణం, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని చేర్యాల, రేగొండ మండలాల్లో వడగాలులు వీచాయి. వడగాలులు, అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. వృద్ధులు, చిన్నారులు అవసరమైతేనే బయటకు రావాలని రాష్ట్ర విపత్తు నిర్వహణ విభాగం హెచ్చరించింది. వడదెబ్బకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించింది. ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకూ అత్యవసరం అయితేనే బయటకు రావాలని తెలిపింది.

# ఓటేయకున్నా ఫర్వాలేదు..మీ కుమారుడిని ఆశీర్వదించండి

కొట్టాయం,మీకు కుమారుడికి ఓటేయకపోయినా.. కనీసం అతడిని ఆశీర్వదించండని అంటూ కాంగ్రెస్ సీనియర్ నేత ఏకే ఆంటోనీని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కోరారు. ఆంటోనీ కుమారుడు అనిల్ భాజపా టికెట్‌పై లోక్‌సభ ఎన్నికల్లో పోటీ పడుతున్న సంగతి తెలిసిందే. అనిల్ గతేడాది కమలం పార్టీలో చేరారు. కేరళలోని పథనంథిట్ట నుంచి ఆయనకు టికెట్ దక్కింది. ఆ నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో రాజ్‌నాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..'ఏకే ఆంటోనీకి నేను చెప్పాలనుకునేది ఒక్కటే. మీ కుమారుడికి మీరు ఓటు వేయకపోయినా కనీసం ఆశీస్సులైనా అందించాలి. కొద్దిరోజుల క్రితం ఆయన మాటలు ఆశ్చర్యాన్ని కలిగించాయి. ఆంటోనీ ఇబ్బందిని అర్థం చేసుకోగలను. కాంగ్రెస్ ఒత్తిడి వల్ల అలా మాట్లాడి ఉండొచ్చని అన్నారు. అనిల్ భాజపాలో చేరడంపై ఇటీవల ఏకే ఆంటోనీ బహిరంగంగా స్పందించారు. తన కుమారుడు ఓడిపోవాలని, ఆయన ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి అయిన ఆంటో ఆంటోనీ విజయం సాధించాలని అన్నారు. 'కాంగ్రెస్ పార్టీ నా మతం' అని వ్యాఖ్యానించారు. ప్రస్తుత ఎన్నికలు భారత్, దాని రాజ్యాంగ పరిరక్షణకు సంబంధించినవి ఇటీవలే నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడే దుకు వచ్చినట్లు వెల్లడించారు. తన తండ్రి వ్యాఖ్యలపై స్పందించిన అనిల్.. కాంగ్రెస్‌లో కాలం చెల్లిన నేతలు ఉన్నారని, తన తండ్రి పరిస్థితి చూస్తే జాలేస్తోందని వ్యాఖ్యానించారు. పథనంథిట్టలో తన విజయం ఖాయమని స్పష్టంచేశారు.

# టార్గెట్ కడియం..రాజయ్యను ప్రయోగించిన బీఆర్ఎస్



హైదరాబాద్,బీఆరెస్ కష్టకాలంలో ఉన్నప్పుడు ఆ పార్టీని వీడిని సీనియర్ నేత, ఎమ్మెల్యే కడియం శ్రీహరి టార్గెట్ గా ఆ పార్టీ వ్యూహాత్మకంగా పావులు కదుపుతోంది. శ్రీహరి చిరకాల ప్రత్యర్థి డాక్టర్ తాటికొండ రాజయ్యను ఆయుధంగా ప్రయోగిస్తోంది. తమ ఆగ్రహం, అక్కసును రాజయ్య ద్వారా వెల్లగక్కుతోంది. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి, శ్రీహరి కుమార్తె కడియం కావ్యను ఓడించాలంటే శ్రీహరిని లక్ష్యంగా చేసుకున్నట్లు స్పష్టమవుతోంది. కడియం శ్రీహరి పై ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన బీఆరెస్ నాయకులంతా తీవ్రంగా విరుచుకపడుతున్నారు. శ్రీహరిని విమర్శించడం, కావ్యను ఓడించడం తమ లక్ష్యమంటూ శపథాలు చేస్తున్నారు.విచిత్రమేమిటంటే బీఆరెస్ ను వీడి బీజేపీ అభ్యర్థిగా బరిలో నిలిచిన అరూరి రమేష్ ను బీఆరెస్ పెద్దగా పట్టించుకోకపోవడం, విమర్శించకపోవడం చర్చకు దారితీస్తోంది. బీజేపీని తమకు ప్రత్యర్థిగా భావించడంలేదా? అనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అరూరి రమేష్ కు బీఆరెస్ రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిపించింది. మూడవ సారి పోటీకి అవకాశం కల్పించింది. బీఆరెస్ జిల్లా అధ్యక్షునిగా అవకాశం కల్పించింది. అయినప్పటికీ పార్టీని విడిచి వెళ్ళారు.

రాజయ్యకు తిరిగి బీఆరెస్ అవకాశం

మొన్నటి ఎన్నికల్లో తనకు జరిగిన అవమానం, అన్యాయంతో డాక్టర్ రాజయ్య పార్టీని వీడారు. తాజాగా ఎంపీ టికెట్ దక్కుతుందని ఆశించినా డాక్టర్ రాజయ్యకు ఆశాభంగమే కలిగింది. కడియం శ్రీహరి పార్టీని వీడిన తర్వాత రాజయ్యను తిరిగి బీఆరెస్ లోకి తీసుకొచ్చారు. చేరడమే ఆలస్యం రాజయ్యను స్టేషన్ ఘన్ పూర్ బీఆరెస్ ఇంచార్జ్ గా నియమించారు. రాజయ్య కూడా తన రాజకీయ భవిష్యత్తు కోసం తిరిగి బీఆరెస్ లో చేరినట్లు చెబుతున్నారు. శనివారం రాజయ్య చేరగానే సోమవారం స్టేషన్ ఘన్ పూర్ లో బీఆరెస్ నియోజకవర్గ విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శ్రీహరి పై తీవ్రంగా విమర్శించారు. పాల్గొన్న నాయకులంతా మాటల దాడి చేశారు .రాజయ్య అయితే తీవ్రమైన విమర్శలు, ఆరోపణలు చేయడాన్ని గమనిస్తే కడియం పై రాజయ్యను ఉసిగొల్పినట్లుగా భావిస్తున్నారు. ప్రధానంగా రాజయ్య అక్రమ సంపదనంతా బయటపెడుతానంటూ ప్రకటించారు. హవాలా ద్వారా ఆయన సంపాదించిన అవినీతి సొమ్మును ఇతర దేశాలకు తరలించారని తీవ్రంగా ఆరోపించారు. త్వరలో వాటిని ఆధారాలతో సహా బయటపెడుతానంటూ హెచ్చరించారు.ఇదే సమావేశంలో పాల్గొన్న బీఆరెస్ మా ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ కడియం బీఆరెస్ కు అన్యాయం చేసినట్లుగానే కాంగ్రెస్ కు నష్టం చేస్తారని విమర్శించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వినయ్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తదితరులు శ్రీహరి పైన్నే విమర్శలు చేయడం గమనార్హం. ఒక విధంగా బీఆరెస్ లో సెంటిమెంట్ గా మారింది. దీనికి తోడు ఉద్యమకారుడు మారపల్లి సుధీర్ కుమార్ కు ఎంపీ టికెట్ ఇచ్చామనే అంశానికి ప్రాధాన్యతనివ్వడంతో కొంత సెంటిమెంట్ గా మారుతోందని ఆశిస్తున్నారు.బీఆరెస్ అధికారంలో ఉన్నప్పుడు అన్ని రకాల అవకాశాలు అనుభవించిన కడియం శ్రీహరి ఆ పార్టీ అధికారం కోల్పోగానే కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించడాన్ని ఆ పార్టీ ఏ మాత్రం జీర్ణించుకోలేకపోతోంది. సిట్టింగ్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్యను ఒక విధంగా అవమానించినంతపనిచేసి టికెట్ నిరాకరించడం ఒక ఎత్తైతే%౯%.తన చిరకాల ప్రత్యర్థి కడియం శ్రీహరికి ఆ అవకాశం కల్పించడం రాజయ్య జీర్ణించుకోలేకపోయారు. అత్త తిట్టినదానికంటే తోటికోడలు నవ్వడంవల్లే అనే సామెత రాజయ్యకు తీవ్ర ఇబ్బందికి గురిచేసింది.ఈ కారణంగానే బీఆరెస్ ఓడిపోగానే పార్టీకి రాజీనామా చేశారు. కానీ, మారిన రాజకీయ పరిస్థితులు, కాంగ్రెస్ లో చేరడానికి సానుకూల పరిస్థితులు లేకపోవడంతో పాటు తన బద్ధ వ్యతిరేకి కడియం పార్టీని వీడడంతో రాజయ్య మరోసారి గులాబీ గూటికి చేరారు. పార్టీ ఇంచార్జ్ గా తిరిగి తన రాజకీయ ప్రస్థానం స్టేషన్ ఘన్ పూర్ లోనే చేపట్టేందుకు అవకాశం ఉందని భావించినట్లు చెబుతున్నారు. కడియం పై రాజయ్య చేసిన ఆరోపణల ప్రభావం ఉంటుందా? అనే చర్చ సాగుతోంది. కడియం ప్రతిస్పందన ఉంటుందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

పట్టాలెక్కిన పాత వైరం

ఇదిలా ఉండగా కడియం శ్రీహరి, తాటికొండ రాజయ్యలు తొలి నుంచి వైరి వర్గాలే. కడియం టీడీపీలో రాజయకీయ రంగప్రవేశం చేస్తే రాజయ్య కాంగ్రెస్ తో రాజకీయాల్లోకి వచ్చారు. ఇద్దరూ స్టేషన్ ఘన్ పూర్ కేంద్రంగా రాజకీయ వైరి వర్గాలుగా ఉన్నారు. ఎన్నికల్లో ఇరువురూ పోటీపడుతూ వచ్చారు. చివరికి ఉద్యమకాలంలో తాటికొండ రాజయ్య కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఉంటూ రాజీనామా చేసి బీఆరెస్ నుంచి పోటీ చేస్తే ప్రత్యర్థిగా టీడీపీ నుంచి కడియం శ్రీహరి పోటీచేశారు.కడియం శ్రీహరి బీఆరెస్ లో చేరిన తర్వాత కూడా ఇద్దరూ ఉప్పునిప్పుగానే ఉన్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఈ విభేదాలు తారాస్థాయికి చేరాయి. తన స్థానానికి కడియం ఎసరుపెట్టారని రాజయ్య మండిపడ్డారు. ఒకరినొకరు బహిరంగంగా తిట్టిపోసుకున్నారు. ఒక్క పార్టీలో ఉన్నా ఎడమొగం, పెడమొగంగా కొనసాగారు. తాజాగా ఇరువరూ వేర్వేరు పార్టీల్లో ఉన్నందున మరోసారి పాత రాజకీయ వైరం తాజాగా పట్టాలెక్కింది.

# తెలంగాణలో రాజకీయ వేడి

హైదరాబాద్, తెలంగాణలో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి.కొత్తగా రాజకీయ పార్టీలు బలప్రదర్శనలతో ఎండాకాంలో వేడెక్కిస్తున్నాయి. ఎన్నికల కాలం కావడంతో ఓట్ల కోసం నేతలు ప్రజలను చేరుకుంటున్నారు. తమ పార్టీ విధానాలు చెబుతున్నారు. బిజెపి మోడీ ప్రధాని కావాలని కోరుకుంటోంది. కాంగ్రెస్ రాహుల్ ప్రధాని అవుతాడని అంటోంది. ఇరు పార్టీలు ఎవరికి వారు తమ పార్టీల ప్రత్యేకతను వివరిస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి తదితరుల ప్రచారం, .కాంగ్రెస్ , బిఆర్ఎస్ ప్రచారాలు కలసి రాజకీయ వేడి పుట్టిస్తున్నాయి. ఇంతకాలం బిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం లేదనుకుంటున్న దశలో అనూహ్యంగాకాంగ్రెస్ దూసుకుని వచ్చి అధికారం చేజిక్కించు కుంది. దీంతో ఇప్పుడు తెలంగాణలో బిఆర్ఎస్ అవినీతి, అక్రమాలు, అధికార దుర్వినియోగం, ఫోన్ ట్యాపింగ్ ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. రేవంత్ రెడ్డి సిఎం అయ్యాక మరింత వేడి రాజుకుంది. అనూహ్యంగా ఒక్కసారిగా దూసుకుని రావడంతో రాజకీయాలు మారుతున్నాయి. ఆయన తెలంగాణ ప్రజల పక్షాన పోరాడుతానని అంటున్నారు. అయితే తాజా రాజకీయాలు ఏ మేరకు ప్రజల అవసరాలను, ఆకాంక్షలను తీరుస్తాయన్నది అంచనా వేయాల్సి ఉంది. వీరి పోరుబాటులో రాజకీయ రణాలు తప్పప్రజల ఆకాంక్షలు మాత్రం తీరడంలేదు. ఇంతకాలం అధికార బిఆర్ఎస్‌కు తిరుగు లేకుండా పోయింది. దీనికితోడు బిజెపి కేవలం విమర్శలకే పరిమితం కావడం మినహా ప్రజలపై పెద్దగా ప్రభావశీలంగా పనిచేయలేక పోయింది. వారు ఎంతగా ప్రయత్నించినా కేంద్ర నిర్ణయాలతో ప్రజలు వ్యతిరేకతను చూపుతున్నారు. కెసిఆర్ మీద ఉన్న వ్యతిరేకతను క్యాష్ చేసుకునే ప్రతయ్నం తప్ప దేశంలో అధికారంలో ఉన్న పార్టీగా ప్రజలకు జరగుతున్న ప్రయోజనాలు కానరావడం లేదు. రేవంత్‌రెడ్డి సిఎం కావడంతో రాజకీయ ముఖచిత్రం మారిపోయింది. దీంతో కాంగ్రెస్ రాజకీయాల్లో అనూహ్య మార్పులు కనిపించ బోతున్నాయి. యువకుడైన రేవంతం పట్ల యూత్ అట్రాక్ట్ అవుతోంది. కాంగ్రెస్‌లో ఉన్న గ్రూపులు కూడా సద్దుమణిగాయి. గతంలో లాగా గోచీ గుంజే ప్రయత్నాలు ఆదిలోనే అడ్డుకట్ట వేస్తున్నారు. ఎందుకంటే మారుతున్న రాజకీయ పరిణామ క్రమంలో పార్టీని బలోపేతం చేయడం లక్ష్యంగా రేవంత్ సమీకరణాలను మార్చుకునే అవకాశం కనిపిస్తూ ఉంది. యూత్‌లో మంచి పాలోయింగ్ ఉండడం, మాస్ లీడర్‌గా పేరుండడం, మంచి వక్త కావడం ఆయనకు కలసి వచ్చే అవకాశంగా మారింది. అంతే గాకుండా కాంగ్రెస్‌ను వీడిని వారు సైతం వెనక్కి వచ్చేలా ప్రయత్నాలు సాగుతున్నాయి. కాంగ్రెస్ అసంతృప్తులు కూడా ఇప్పుడు రేవంత్‌ను అనుసరించడం తప్ప చేసేదేమీ లేదు. అలాగే వైఎస్ అభిమానులు కూడా రేవంత్ వెంటే ఉండడానికి ఇష్ట పడతారు. ఇకపోతే తెలంగాణ ఉద్యమంలో ముందువరసలో ఉన్న అనేకమంది ఉద్యమకారులు, యువత, నిరుద్యోగులు ఇప్పుడు రేవంత్‌కు జై కొడుతున్నారు. ఉద్యమ సమయంలో అందరినీ కదిలించిన ప్రొఫెసర్ కోదండరామ్ సైతం కాంగ్రెస్ పక్షంలో ఉన్నారు. దోపిడీ నుంచి రైతులకు రక్షణ కోసం కొత్త ఉద్యమానికి అందరూ ఏకం కావాలని కోదండరామ్ అంటున్నారు. ఇకపోతే తెలంగాణలో కెసిఆర్ రాజకీయ వ్యూహాలన్నీ ఎదరుతిరిగాయి. అధికారం కోల్పోవడంతో ఎదుటి పక్షాలను దునుమాడే లక్ష్యంతో బిఆర్ఎస్ గతంలో ఎప్పుడూ లేనంతగా దృష్టి సారించింది. పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు కోసం వ్యూహాత్మకంగా అడుగుల వేసేలా పార్టీ శ్రేణులను కెసిఆర్ దిశానిర్దేశం చేస్తున్నారు. రైతులకు మద్దతుగా నిలవడం వంటి నిర్ణయాలు కూడా రాజకీయంగా కలసివచ్చేవే. అయితే కెసిఆర్ ఇప్పుడు తాజా రాజకీయల నేపథ్యంలో మరోమారు చురుకుగా వ్యవహరించడం అవసరమని గుర్తించారు. తద్వారా జాతీయ రాజకీయాలపై ఫోకస్ పెడతారా లేదా అన్నది ఇప్పుడే చెప్పలేం.

# అయోధ్యకు వెళితే అనుమతించేవారా?

న్యూఢిల్లీ : దళితులు, గిరిజనులు ఇప్పటికీ వివక్షను ఎదుర్కొంటున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పేర్కొన్నారు. తమ కులాల వారిని ఇప్పటికీ దేవాలయాల్లోకి అనుమతించరని, ఒకవేళ తాను అయోధ్యకు వెళితే సహించేవారా? అని ప్రశ్నించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌లు ఎస్‌సి, ఎస్‌టి కమ్యూనిటికి చెందినవారు కావడంతో బిజెపి ప్రభుత్వం వారిని ఘోరంగా అవమానించింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్మును అయోధ్య రామ మందిర ప్రతిష్టాపనకు, నూతన పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవానికి ఆహ్వానించామని అన్నారు. అలాగే పార్లమెంట్ భవనం శంకుస్థాపనకు రామ్‌నాథ్ కోవింద్‌కు కూడా ఆహ్వానం అందలేదని అన్నారు.రాజకీయ ఒత్తిళ్ల కారణంగానే రామ మందిరం ప్రతిష్టాపనకు కాంగ్రెస్‌కు దూరంగా ఉన్న ప్రధాని మోడీ వ్యాఖ్యలను ఖండించారు. దళితులను ఇప్పటికీ దేవాలయాల్లోకి అనుమతించడం లేదని, ఒకవేళ తాను అయోధ్యకు వెళితే అంగీకరించేవారా అని ప్రశ్నించారు.ఈ ఎన్నికల్లో ప్రధాని 400 సీట్లు సాధిస్తామన్న వ్యాఖ్యలను కొట్టిపారేశారు. మూడోసారి అధికారంలోకి వస్తామని ప్రధాని కలలు కంటున్నారని, కానీ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అన్నారు. రాజ్యాంగాన్ని మారుస్తామని బిజెపి నేతలు ఇప్పటికే వ్యాఖ్యానిస్తున్నారని అన్నారు.రామమందిర ప్రతిష్టాపనకు కాంగ్రెస్ హాజరు కావాల్సి ఉందని మీరు కోరుకుంటున్నారా? అన్న ప్రశ్నకు ఖర్గే ఘాటుగా స్పందించారు. మత విశ్వాసమనేది వ్యక్తిగత అంశమని, ఎప్పుడు వీలైతే అప్పుడు వెళ్లి సందర్శిస్తారని అన్నారు. ప్రధాని మోడీ పూజారి కాదని, రాజకీయ ప్రచారం కోసం రాముని విగ్రహాన్ని ప్రతిష్టించారని దుయ్యబట్టారు. రామమందిరంలో మూడొంతుల నిర్మాణం ఇంకా పూర్తి కావాల్సి ఉంది. ఇది రాజకీయ వేడుక లేదా మత వేడుక అర్థం కాలేదని, రాజకీయాల్లోకి మతాన్ని ఎందుకు కలిపారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికీ చాలా గ్రామాల్లో దళితులను, విద్యా సంస్థల్లోకి రానివ్వడం లేదని, కనీసం దేవాలయాలు తాగేందుకు కూడా అనుమతిని ఇస్తున్నామని అన్నారు. ఓ దళిత వ్యక్తి వివాహ వేడుకలో గుర్రంపై స్వారీ చేయడాన్ని కూడా సహించలేరని తెలిపారు. అతనిని గుర్రంపై లాగి కిందపడేసి, తీవ్రంగా కొట్టిన ఘటనలు కూడా ఉన్నాయని అన్నారు.రాజకీయ ప్రచారం తనతో పాటు మరికొందరికి ఆహ్వానాలు పంపారని ఎద్దేవా చేశారు. ఇక్కడ ప్రశ్న రామమందిరం ఆహ్వానం గురించి కాదని, తన ప్రజలను అవమానిస్తున్నారని, దోచుకుంటున్నారని చెప్పారు. వారికి స్వేచ్ఛ కావాలని అన్నారు.మార్పు కోరుకుంటుంది ప్రతిపక్షాలు కాదు ఈ దేశ ప్రజలని రుజువవుతుందని అన్నారు. ప్రజలు అసంతృప్తితో ఉన్నారు. గతంలో కేవలం ఒక రాష్ట్రంలో నిర్వహించేవారని, రెండు లేదా మూడు సమావేశాలు నిర్వహించే వారని కానీ ఇప్పుడు మోడీ భయపడాలని అన్నారు. కార్పోరేట్లకు పూలమాల వేసి స్వాగతం పలికేందుకు కూడా ఆయన హాజరుకావాలని, అవినీతిపరులనందరినీ కూడగట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఇండియా అధిక సీట్లు సాధిస్తుందని, ప్రధాని కూటమిని ఓడించేందుకు ఆ సంఖ్య సరిపోతుందని అన్నారు.రాజ్యాంగంపై వ్యాఖ్యలు చేసిన వారిని దేశవ్యతిరేకులుగా పరిగణిస్తారని, కానీ బిజెపి నేతలు రాజ్యాంగాన్ని మారుస్తామని వ్యాఖ్యలు చేసినా పట్టించుకోవడం లేదని అన్నారు. ఇది మహిళలు, బలహీనవర్గాలను అణిచివేసేందుకు కుట్రకు దారితీసేలా ధ్వజమెత్తారు.

# హీటెక్కిస్తున్న-టచ్ పాలిటిక్స్



హైదరాబాద్,రాష్ట్రంలో మొన్న ముగిసిన అసెంబ్లీ ఎన్నికల్లో అధికార మార్పిడి జరిగిన వేడి పార్లమెంట్ ఎన్నికలొచ్చినా చల్లారడం లేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రేవంత్ రెడ్డి సీఎంగా ప్రమాణ స్వీకారం చేపట్టినప్పటి నుంచి సర్కారు కూలిపోతోందని బీఆరెస్,బీజేపీ ముఖ్యనాయకుల శాపనార్థాలు ప్రారంభమయ్యాయి. వరంగల్ కేంద్రంగా ప్రారంభమైన సెగలు, పగలు కొనసాగుతూ ఇప్పుడు రాష్ట్రంలో హాట్ టాపిక్ గా మారాయి. తెలంగాణలో పాపులర్ డైలాగ్ గా మీ పార్టీ ఎమ్మెల్యేలు మా పార్టీతోఅందులో నాతో టచ్ లో ఉన్నారంటూ చెప్పుకోడం ఇప్పుడు ఫ్యాషన్ అయిపోయింది.కాంగ్రెస్, బీజేపీ, బీఆరెస్ ముఖ్యనాయకుల నోటివెంట మీ పార్టీ ఎమ్మెల్యేలు మా పార్టీతో టచ్ లో ఉన్నారు. నేడో రేపో చేరిపోతారు. మీ పార్టీ ఎమ్మెల్యేలను ఖాళీ చేయడం చిటికెలో పని అంటూ డైలాగులు పేల్చడం పరిపాటిగా మారింది. తిరిగి మేము అధికారంలోకి వస్తామంటూ బీఆరెస్, బీజేపీ నాయకులు ప్రకటిస్తున్నారు. రాష్ట్రంలో ఈ డైలాగ్ వార్ ను బీఆరెస్, బీజేపీ నాయకులే ప్రారంభించారు. తమ ప్రభుత్వాలు సుస్థిరమైనవి, కాంగ్రెస్ ప్రభుత్వం అస్థిరమైందని చాటిచెప్పేందుకు ఈ విమర్శలు చేపట్టారు.ఈ మాటలు రికార్డుచేసి వినిపించినట్లుగా పదేపదే నాయకులు వల్లెవేస్తున్నారు.

కేసీఆర్ వర్సెస్ రేవంత్

టచ్ పాలిటిక్సు పై మాజీ సీఎం కేసీఆర్ స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీజేపీ పడగొడుతుందని జోస్యం చెప్పారు. 104 మంది ఎమ్మెల్యేలున్న తమ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు ప్రయత్నించారన్నారు. ఇదిలాఉండగా బీఆరెస్,బీజేపీ నాయకులు తమతో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టచ్ లో ఉన్నారని చెబుతుండగా కాంగ్రెస్ మాత్రం టచ్ లో ఉన్నారంటూనే రోజుకో ఎమ్మెల్యేను తమ పార్టీలో చేర్చుకుంటున్నారు. నేటికి చేరిన ఎమ్మెల్యేల సంఖ్య నాలుగుకు చేరింది. కేసీఆర్ స్పందన పై సీఎం రేవంత్ రెడ్డి మరింత ఘాటుగా స్పందించారు. మా ఎమ్మెల్యేలను ముట్టుకో చూద్దాం%ౌ% రేవంత్ రెడ్డిని ముట్టుకుంటే హైటెన్షన్ వైర్ ను ముట్టున్నట్లే నువ్వు కాంగ్రెస్ వైపు చూస్తే నీ సంగతి చూస్తామంటూ మహబూబ్ నగర్ మీటింగ్ లో వ్యాఖ్యానించారు.

బీఆరెస్ నాయకుల ప్రారంభం

కొత్త ప్రభుత్వం ప్రమాణస్వీకారం చేసిన రెండు రోజులకే బీఆరెస్ నాయకులు, ఎమ్మెల్యేలు పల్లారాజేశ్వర్ రెడ్డి, కడియం శ్రీహరి (ప్రస్తుతం కాంగ్రెస్ లో చేరారు) మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మున్నాళ్ళ ముచ్చటే త్వరలో బీఆరెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని ప్రకటించి సంచలనానికి తెరతీశారు. ఆ తర్వాత మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ నుంచి నాయకులంతా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కూలిపోతోందంటూ వ్యాఖ్యానించారు. తర్వాత తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందంటూ ప్రకటిస్తూ వచ్చారు.

కొనసాగిస్తున్న బీజేపీ నాయకులు

తామేమి తక్కువ కాదని బీజేపీ ఎంపీలక్ష్మణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందని, బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందంటూ చెబుతూ వస్తున్నారు. గమ్మత్తేమిటంటే ఈ ప్రభుత్వాన్ని మేము మాత్రం కూల్చమంటూ సన్నాయినొక్కులు నొక్కుతున్నారు. బీజేపీ ఫ్లోర్ లీడర్ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఐదుగురు మంత్రులు తమతో టచ్ లో ఉన్నారంటూ చెప్పారు. తమ ఎమ్మెల్యేల జోలికి వస్తే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చివేస్తామంటూ ప్రకటించారు. తొలుత ఓటమి నుంచి బయటపడేందుకు మాట్లాడినా, తర్వాత కేడర్, నాయకులను నిలబెట్టుకునేందుకు మాట్లాడినట్లు భావించినా%ౌ%తర్వాత ప్రభుత్వం పడిపోతుందనడం రివాజుగా మారింది. నెల రోజుల తర్వాత కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ప్రతిస్పందించారు. విపక్ష ఎమ్మెల్యేలు తమతో టచ్ లో ఉన్నారని చెబుతూ ఆచరణలో అమలు చేస్తూ ఝలక్ ఇస్తున్నారు.

గేట్లు తెరిచిన కాంగ్రెస్ పార్టీ

సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా ప్రతిస్పందించి గేట్లు తెరిచామంటూ ప్రకటించి సికింద్రాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ తో చేరికలను ప్రారంభించారు. ఈ వరుసలో స్టేషన్ ఘన్ పూర్, భద్రాచలం ఎమ్మెల్యేలు కడియం, తెల్లం వెంకట్రావులు చేరిపోయారు. తాజాగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ క్యూలో ఉన్నారు. ఈ చేరికల పరంపర ఎంత కాలం సాగుతుందోననే చర్చ సాగుతోంది. కొద్దిరోజుల క్రితం రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బీఆరెస్ నుంచి 25 ఎమ్మెల్యేలు తమతో టచ్ లో ఉన్నారని ప్రకటించారు. , కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సోదరులు మాట్లాడుతూ బీఆరెస్ పతనం ప్రారంభమైందని, తాము తలుచుకుంటే ఆ పార్టీలో ముగ్గురు మాత్రమే మిగులుతారని హెచ్చరించారు. ప్రభుత్వాన్ని కూల్చే దమ్ము ఎవరికి లేదని మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. కాంగ్రెస్ ముఖ్యనాయకులెవరు మాట్లాడిన పలువురు ఎమ్మెల్యేలు తమతో టచ్ లో ఉన్నారంటూ ప్రకటిస్తూ వస్తున్నారు.

బీజేపీ పడగొడుతోంది

ఇదిలాఉండగా ఈ సర్కారు కూల్చివేతలు, ఎమ్మెల్యేలు టచ్ లో ఉన్నారనే అంశం పై ఆలశ్యంగా స్పందించిన కేసీఆర్ తమతో కాంగ్రెస్ కు చెందిన 20 మంది ఎమ్మెల్యేలు టచ్ లో ఉన్నారంటూ చెప్పడం ఆసక్తికరంగా మారింది. తాము ప్రభుత్వాన్ని కూల్చివేయమంటూ ఈ నెపం బీజేపీ పై నెట్టేందుకు ప్రయత్నించడం గమనార్హం. పైగా 104 మంది ఎమ్మెల్యేలున్న బీఆరెస్ పార్టీ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు బీజేపీ తమ పార్టీ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు ప్రయత్నించిందని చెప్పారు. కేవలం 64 మంది ఎమ్మెల్యేలతో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టడం బీజేపీకి కష్టమేమి కాదంటూ ఆపార్టీని ఇరికించడం రాజకీయవర్గాల్లో చర్చకు దారితీసింది. కేసీఆర్ తాజా విమర్శలపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు.

జుగుప్సాకర రాజకీయం

ఇదిలాఉండగా పార్లమెంటు ఎన్నికలు ముగిసేవరకు ఈ పడిపోవడం, కూల్చడం, టచ్ లో అనే పదాలు సాగుతూనే ఉంటాయని భావిస్తున్నారు. ముందు జాగ్రత్త కోసమని చెబుతున్నప్పటికీ ఆ పార్టీ మాత్రం ఫిరాయింపులకు తెరలేపింది. ఆ పార్టీ చేస్తున్న పని అప్రజాస్వామికమైందే అయినప్పటికీ ఆ అవకాశం కల్పించడంలో బీఆరెస్, బీజేపీ రాష్ట్ర నాయకుల పాత్ర ప్రధానమైందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధాన పక్షాల నేతలంతా కలిసి ప్రజా తీర్పు అవహేళన చేస్తూ రాష్ట్రంలో మరోసారి రాజకీయ దిగజారుడు విధానాలను కొనసాగిస్తున్నారు.తమ ఎమ్మెల్యేలు, శ్రేణులను కాపాడుకునేందుకు విపక్షాలు, అధికారాన్ని కాపాడుకునేందుకు అధికార పార్టీ రాష్ట్రంలో అనుసరిస్తున్న రాజకీయ విలువల పతనానికి తాజా ఉదాహరణ. ఎక్కువ తక్కువలో తేడా తప్ప ప్రధాన పార్టీలు ఒకే గూటి పక్షులుగా వ్యవహరించడం జుగుప్సాకరంగా మారిందని విమర్శిస్తున్నారు. ప్రజల కష్టసుఖాలు, సమస్యలను గాలికొదిలి, ఫక్తు అధికారం, కుర్చీ తప్ప ప్రజాతీర్పును గౌరవించాలనే ఇంగితజ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పైగా ఫిరాయింపులను ప్రోత్సహించడం, ప్రభుత్వాలను కూలగొట్టడం తమ గొప్పతనంగా చెప్పుకోవడం సిగ్గుచేటంటున్నారు.

# ప్రజల్లోకి రావడంతో ప్రత్యర్థుల్లో వణుకు

కడప,వైఎస్ వివేకా హత్య ప్రచారంపై కడప కోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై ఉన్నత న్యాయస్థానానికి వెళ్తానని వైఎస్ వివేకా కూతురు సునీత వెల్లడించారు. ఏపీలో జరుగుతున్న ఎన్నికల్లో వైఎస్ వివేకా హత్యా నిందితుల పేర్లను ఎక్కడా కూడా ప్రస్తావించవద్దని గురువారం కడప కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.ముఖ్యంగా సునీత, షర్మిల , చంద్రబాబు, పవన్ కల్యాణ్ , నారా లోకేష్, పురందేశ్వరి, పులివెందుల టీడీపీ అభ్యర్థి బీటెక్ రవిలు వివేకా హత్య కేసు అంశం మాట్లాడవద్దని వైసీపీ వైఎస్సార్ జిల్లా అధ్యక్షుడు సురేష్‌బాబు కడప కోర్టులో పిటిషన్ వేశారు. ఈ కేసులో వైసీపీ ఎంపీ అభ్యర్థి అవినాష్‌రెడ్డిని హంతకుడి గానూ, సీఎం జగన్ ఆయన్ను కాపాడుతున్నట్లుగానూ చేస్తున్న ప్రచారాలను ఆపాలని కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.కాంగ్రెస్ అభ్యర్థి వైఎస్ షర్మిల తరుపున ప్రచారం చేస్తున్న సునీత కేసుపై స్పందించింది. న్యాయం కోసం ప్రజాతీర్పు కోరుతుంటే వైసీపీ అడ్డుపడుతుందని, పులివెందులలో ప్రచారం చేయకుండా కేసులు వేస్తున్నారని ఆరోపించారు. ప్రచారంలో భాగంగా తాను ఇంటింటికి రాలేకపోతున్నానని, ఎన్నికల్లో షర్మిలను గెలిపించాలని నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మాజీ మంత్రి వైఎస్ వివేకా హత్యపై మాట్లాడకూడదంటూ వైసీపీ నేతలు కోర్టుకు వెళ్లడంపై వివేకా కుమార్తె వైఎస్ సునీతా రెడ్డి స్పందించారు. న్యాయం కోసం ఇప్పుడు నేను ప్రజల ముందుకు వస్తే.. ఏం చేయాలో తోచక వైసీపీ నేతలకు వణుకు పుట్టి కోర్టుకెళ్లారని అంటూ వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం పులివెందులలో వైఎస్ సునీతా రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ.. తన తండ్రి వివేకా హత్యకు గురై ఐదేళ్లుగా న్యాయపోరాటం చేసేది ప్రజలందరికీ తెలుసన్నారు. ఇక్కడ ఫెయిల్ అయిన వ్యక్తి ఇంకో దగ్గర ఎలా పనికొస్తాడు?.. ఈ ఐదేళ్లలో బయట మీడియా ముందు మాట్లాడింది ఐదుసార్లు మాత్రమే అని చెప్పుకొచ్చారు. తనకు జరిగిన అన్యాయంపై గత రెండు నెలలుగా మాట్లాడడం మొదలు పెట్టానన్నారు. ఈ



ఐదేళ్లలో వివేకాను ఎంత అవమానించారో.. ఎవరు ఎన్ని మాటలు మాట్లాడారో అందరికి తెలుసన్నారు. ఐదేళ్లుగా నరకం చూపించిన ఇదే వైసీపీ నేతలు.. ఇప్పుడు న్యాయం కోసం ప్రజల ముందుకు వెళితే అనేక రకాలుగా భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను మళ్లీ ఎక్కడ పై కోర్టుకు వెళతానో అని పులివెందుల నియోజకవర్గంలో తమకు సాయం చేసే వారిని బెదిరిస్తున్నారని అన్నారు. అవతల పార్టీ స్టేట్‌మెంట్ కూడా వినకుండా ఏకపక్షంగా ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చుకొని వైసీపీ వారు రూల్ గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశఆరు. వైఎస్ వివేకా హత్యకేసులో నిందితులకు ఓటు వేయవద్దని పులివెందుల ప్రజలను కోరారు. రాజశేఖర్ రెడ్డి కుమార్తె షర్మిలకు ఓటువేసి పార్లమెంటుకు పంపాలంటూ పులివెందుల ప్రజలను వైఎస్ సునీత కోరారు

# నమ్మించి గొంతుకోయడం మీకే అలవాటు



హైదరాబాద్,బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ట్వీట్ కు కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ ఏర్పడ్డాక మొట్టమొదటి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి, కేసీఆర్, కేటీఆర్ తెలంగాణ సమాజానికి ఒరగబెట్టింది ఏంటని ప్రశ్నించారు. ఇప్పుడు ఇంట్లో కుర్చీబెట్టాక తెలంగాణ యువత గుర్తుకు వచ్చిందా? గత పదేళ్లుగా గుర్తుకు రాలేదా? అని నిలదీశారు. అధికారంలో ఉన్నప్పుడు ఒక్కసారి అయినా వాళ్లని కలిసిన పాపాన పోలేదని.. ఇప్పుడు కేటీఆర్ ఎగిరి గంతేస్తున్నారని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోలో విద్యార్థులు, యువతకు సంబంధించిన అంశం ఒక్కటి అయినా ఉందా?.. ఇంటికో ఉద్యోగం అనే నినాదంతో 2014లో అధికారంలోకి వచ్చారని, గత పదేళ్ళలో ఊరికో ఉద్యోగం కూడా ఇవ్వలేకపోయారని.. కానీ మీ ఇంటి నిండా ఉద్యోగాలే అని బల్మూర్ వెంకట్అన్నారు. బీఆర్ఎస్ ఇచ్చిన ప్రతీ నోటిఫికేషన్‌లో చిక్కు ముడులేనని, తాను వేసినవి తప్పుడు కేసులు అయితే, న్యాయస్థానం ఎందుకు ఆ నోటిఫికేషన్‌లను రద్దు చేస్తుందని ప్రశ్నించారు. ఇప్పుడు కేటీఆర్ ఎవ్వరినీ తప్పు పడుతున్నారు? తననా లేక న్యాయస్థానాన్నా?.. ఎమ్మెల్యే పదవిలో ఉండి ఏం మాట్లాడుతున్నారో తెలుసుకోవాలన్నారు. పేపర్ లీకేజీకి కేటీఆర్ ఏమంటారు? వాటికి కూడా తానే కారణం అంటారా? లీకుల గురించి నోరు మెదిపితే ఎక్కడ మీ బాగోతం బయట పడుతుందోనని తెలివిగా లీకేజీ ప్రస్తావన తీయట్లేదని బల్మూర్ వెంకట్ విమర్శించారు. కాంగ్రెస్ నిరుద్యోగులకు ఇచ్చిన ప్రతీ హామికి కట్టుబడి ఉన్నామని, ఇదీ ప్రజా ప్రభుత్వమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు ఇప్పటికీ ఎప్పటికీ యువతకు అందుబాటులోనే ఉన్నారని.. ఉంటారని స్పష్టం చేశారు. మునుపటి లాగా ప్రగతి భవన్‌లో కంచెలు వేసే రోజులు పోయాయన్నారు. కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకోవాలని, తెలంగాణ ఉసురు పోసుకుంది మీ కుటుంబమేనని ఆరోపించారు. వచ్చే ఎన్నికల వరకూ బీఆర్ఎస్ పార్టీ ఉంటదా? అనే సందేహం అందరికీ కలుగుతోందని.. తానెప్పుడూ.. ఎప్పడి లాగానే నిరుద్యోగులను కలుస్తూ.. ఫోన్లో మాట్లాడుతున్నానని వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నానని బల్మూర్ వెంకట్ అన్నారు. మీలా నమ్మించి గొంతు కోసే రకం కాదన్నారు. అసలు కేసీఆర్, కేటీఆర్‌కు తెలంగాణ యువత గురించి మాట్లాడే హక్కు లేదన్నారు. తెలంగాణ యువత సమస్యల పరిష్కారం కోసం ప్రజా ప్రభుత్వం నిబద్ధతతో ఉందని, తెలంగాణ యువత భవిష్యత్తుకు తమ ప్రభుత్వం గ్యారంటీ అని బల్మూర్ వెంకట్ స్పష్టం చేశారు.

# రాముడిపేరుతో రాజకీయాలు మానండి

మహబూబ్‌నగర్,దేశంలోని యువతకు ఉద్యోగావకాశాలు కల్పించకుండా శ్రీరాముడి పేరుతో మోసం చేస్తూ ఓట్ల కోసం వస్తున్న పార్టీలను, నాయకులను గుర్తించి వారితో అప్రమత్తంగా ఉండాలని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. బిజెపి నేతలు రాముడి పేరుతో రాజకీయాలు చేయడం సరికాదన్నారు. హామీలను నెరవేర్చే దమ్ము కేవలం కాంగ్రెస్‌కు మాతరమే ఉందన్నారు. ఈ సందరబంగా ఆయన నాగర్‌కర్నూలు పరిధిలో పలు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థులను అధికసంఖ్యలో గెలిపించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకుందామని అన్నారు. నాగర్‌కర్నూల్ లోక్‌సభ స్థానానికి పోటీ చేస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ శాసనసభ ఎన్నికల సందర్భంగా కేసీఆర్‌ను తిట్టి, లోక్‌సభ ఎన్నికల్లో భారాసలో చేరి ఆయన్ను పొగుడుతూ పోటీ చేస్తున్నారని విమర్శించారు. భారాస ఎంపీగా ఉన్న రాములు భాజపాలో చేరి కుమారుడిని ఆ పార్టీ ఎంపీగా పోటీ చేయిస్తున్నారని ఎద్దేవా చేశారు. సుమారు 30ఏళ్ల పాటు కాంగ్రెస్‌పార్టీలోనే ఉంటూ సేవలు అందిస్తున్న మల్లురవిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎన్నికలు పూర్తవగానే ఇందిరమ్మ కమిటీలువేసి గ్రామాల్లో ఇళ్ల నిర్మాణాలు చేపడతామని తెలిపారు. వనపర్తి ఎమ్మెల్యే



మేఘారెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల మాదిరిగానే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీకి మెజారిటీ ఓట్లు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఎంపీ అభ్యర్థి మల్లురవి ప్రసంగిస్తూ దేశంలో భాజపాను గద్దెదించాలని, రాహుల్‌గాంధీని ప్రధానిగా చేసి నిరుద్యోగ, వ్యవసాయరంగ సమస్యలను పరిష్కరించు కుందామన్నారు.

# తెలంగాణలో ఆడవాళ్లు లిక్కర్ దందా చేయరు



సిద్దిపేట,తెలంగాణలో ఆడపిల్లలు లిక్కర్ దందా నడపరని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను ఉద్దేశించి మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు అన్నారు. మరికొద్ది రోజుల్లో కేసీఆర్ ఇంట్లో వాళ్ళు జైలుకు వెళ్లక తప్పదంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్‌పై మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. 1985లో కేసీఆర్ మొదటిసారిగా సిద్దిపేట ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి 39 ఏండ్లుగా సిద్దిపేటలో కుటుంబ పాలన సాగుతోందని విమర్శించారు. శుక్రవారం నంగునూర్ మండలం కోనాయిపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన అనంతరం ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కేసీఆర్ అంటే కాళేశ్వర రావు అంటారు కానీ నంగునూర్ లోని ఒక్క చెరువులో నీళ్ళు లేవని విమర్శించారు. ఎన్నికలు కవితను తీహార్ జైలు నుంచి బయటకు తెచ్చే ఎన్నికలు కావన్నారు. రఘునందన్‌రావు దుబ్బాకలో ఓడిపోవడం ఎంత నిజమో కామారెడ్డిలో కేసీఆర్‌ను బీజేపీ వాళ్లు ఓడించింది అంతే నిజమన్నారు. రూ.1600 కోట్లతో సిద్దిపేట నుంచి ఎలకతుర్తి వరకు కేంద్ర నిధులతో రోడ్ పనులు నడుస్తున్నాయన్నారు. ఇంకా ఐదేండ్లు ఉచిత రేషన్ బియ్యం అందిస్తామన్నారు. రేవంత్ రెడ్డి గెలిచి నాలుగు నెలలు అయినా రూ.4 వేల పింఛన్ ఇవ్వలేదన్నారు. రేవంత్ రెడ్డి లంకె బిందెలు ఉన్నాయని అధికారంలోకి వచ్చాడా?.. లేదా ఖాళీ బిందెలు ఉన్నాయని అధికారంలోకి వచ్చాడా? అని వ్యాఖ్యలు చేశారు. మోదీ రైతులకు సబ్సిడీతో ఎరువుల బస్తాలు అందించారన్నారు. హరీష్‌రావు గట్టు మీద నిల్చున్నారని.. కాంగ్రెస్‌లోకి పోతారా?.. అందులోనే ఉంటారా? అనేది తెల్వదంటూ కామెంట్స్ చేశారు. దేశం బాగుండాలి అంటే బీజేపీ గెలవాలన్నారు.

# టచ్ చేస్తే కాలి మసై పోతావ్

మహబూబ్‌నగర్, కేసీఆర్‌కు కాలం చెల్లిందని.. కారు షెడ్డుకు పోయిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 20 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు సీఎం రేవంత్ వార్నింగ్ ఇచ్చారు. మా ఎమ్మెల్యేలను కంచె వేసి కాపాడుకుంటాం. ఇక్కడున్నది రేవంత్ రెడ్డి. ఈ సాయంత్రానికి నీ దొడ్లో ఎంతమంది ఎమ్మెల్యేలు ఉంటారో లెక్క పెట్టుకో అని కేసీఆర్‌కి రేవంత్ సవాల్ విసిరారు. మహబూబ్‌నగర్‌లో ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డికి మద్దతుగా నిర్వహించిన ర్యాలీలో ఆయన మాట్లాడారు. మా ఎమ్మెల్యేలను ముట్టుకో.. మాడి మసైపోతావు అంటూ హెచ్చరించారు. పార్లమెంటులో నోరు లేకపోయినా పాలమూరులో ఇల్లు లేకపోయినా 2009 లోక్‌సభ ఎన్నికల్లో కేసీఆర్‌ను పాలమూరు ప్రజలు గెలిపించారని చెప్పారు. కృష్ణానది పక్కనే ప్రవహిస్తున్న పాలమూరులో ఎందుకు ప్రాజెక్టులు కట్టలేదని ప్రశ్నించారు. విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో సహకరించలేదన్నారు. పరిశ్రమలను జిల్లాకు తీసుకురాలేదని కానీ మళ్లీ కేసీఆర్ ఓట్లు అడుగుతున్నారని మండిపడ్డారు. ఎంపీ శ్రీనివాస్ రెడ్డి పార్లమెంట్‌లో పాలమూరు గురించి ఏనాడు మాట్లాడలేదన్నారు. ప్రజలు కారును బొంద తీసి పాతి పెట్టారని ఎద్దేవా చేశారు. కారును తూకం పెట్టి అమ్మడేనని సెటైర్లు గుప్పించారు. రేవంత్ రెడ్డి హై టెన్షన్ వైర్ అని చెప్పారు. ఎమ్మెల్యేలను కంచె వేసి కాపాడుకుంటానని స్పష్టం చేశారు. ఇది ఆడబిడ్డల ప్రభుత్వమని.. స్వయం సహాయక బృందాలతో మహిళా సంఘాలను ఆదుకున్నామని తెలిపారు.కేసీఆర్ ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వకపోయినా తాము అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో 30 వేల ఉద్యోగాలు ఇచ్చామని స్పష్టంచేశారు. కేంద్రం నుంచి రూ.30 వేల కోట్లు రాబట్టి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేస్తామన్నారు. గజ్వేల్ దొరలు – గద్వాల గడీల దొరసాని ప్రజలను బానిసల్లాగా మార్చుకున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పాలనలో పాలమూరుకి మంత్రి పదవి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. పాలమూరుకి ఇప్పుడు సువర్ణ అవకాశమొచ్చిందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ సాధించే బాధ్యత తమదని తెలిపారు. మీ బిడ్డగా అడుగుతున్న...ఒక్కసారి పాలమూరులోని రెండు పార్లమెంటు స్థానాలను గెలిపించాలని కోరారు. బీజేపీ నేత డీకే అరుణ మోదీ పార్టీలో ఉందన్నారు. పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా ఎందుకు తేలేకపోయిందని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మీద శాపనార్థాలు పెడుతున్నారని మండిపడ్డారు. 100 రోజులు కాకమునుపే ప్రభుత్వాన్ని కులదోయాలని బీఆర్ఎస్, బీజేపీ నేతలు కుట్రలు చేస్తున్నారని విరుచుకుపడ్డారు. పదేళ్లు రాష్ట్రంలో కేసీఆర్, కేంద్రంలో మోదీ పాలమూరుకు చేసిందేమీ లేదన్నారు. నాడు పలుగు, పారాబట్టి పాలమూరు నుంచి వలసలు పోయేవారని చెప్పారు. నేడు అదే పాలమూరు బిడ్డ నాయకుడై దేశం నలుమూలలు తిరిగి పాలమూరు ప్రతిష్ఠ పెంచారని అన్నారు. వంశీ చంద్ రెడ్డి ని, మల్లు రవిని లక్ష మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో 14 ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్‌ని గెలిపించాలని



సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. పాలమూరు కోసం అనేక ప్రాజెక్టులు చేపట్టాం. పదేళ్లుగా ఈ జిల్లాను ఎడారిగా మార్చారు. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా తెచ్చారా? పార్లమెంటులో నిద్రపోవడానికా భారాసకు ఓటు వేయాలని రేవంత్ ప్రశ్నించారు. పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేసిందని ప్రశ్నించారు. పాలమూరు –రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా తెచ్చారా అని ప్రశ్నించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి కేవలం మూడునెలలు మాత్రమే అయ్యిందని, పిట్టల దొరకు తాతయ్యగా కేసీఆర్ తయారయ్యారని విమర్శించారు. పాలమూరుకు కేసీఆర్ చేసిందేమీ లేదన్నారు. పనిలోపనిగా బీజేపీ అభ్యర్థి డీకే అరుణపైనా విరుచుకుపడ్డారు. పదేళ్లలో కేంద్రంలో ఉన్న బీజేపీ తెలంగాణకు ఏం చేసిందని ప్రశ్నించారు. ఢిల్లీలో మోడీ, గల్లీలో కేసీఆర్ పాలనను చూశామన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటయ్యాయని, తమను ఓడించేందుకు ప్లాన్ చేస్తున్నారని ఆరోపించారు. లక్ష మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. ఎంపీ ఎన్నికల్లో పాలమూరు లో కాంగ్రెస్ జెండా ఎగురుతుందని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గతంలో కేసీఆర్ పాలమూరు నుంచి గెలిచి చేసిందేమి లేదని విమర్శించారు. పాలమూరును కేసీఆర్ నిర్లక్ష్యం చేశాడని... పాలమూరు లిఫ్ట్ ను కూడా పూర్తి చేయలేదన్నారు. గతంలో పాలమూరుకు మంత్రి పదవులు కూడా దక్కలేదని.. డీకే అరుణ కూడా ఈ ప్రాంతానికి చేసిందేమీ లేదని విమర్శించారు. పాలమూరు అభివృద్ధి కావలంటే 2 ఎంపీ సీట్లలో కాంగ్రెస్ గెలిపించాలని కోరారు సీఎం రేవంత్. వంశీచంద్ రెడ్డిని లక్ష మెజార్టీతో గెలిపించాలన్నారు.

## ప్లాస్టిక్ గోదాంలో అగ్నిప్రమాదం

యాదాద్రి భువనగిరి, యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని ఓం సాయి ప్లాస్టిక్ గోదాంలోభారీ అగ్ని ప్రమాదంచోటుచేసుకుంది. దట్టంగా పొగలు అలుముకోవడంతో గుర్తించిన సిబ్బంది వెంటనే బయటక పరుగులు తీశారు. అగ్నిమాపక సిబ్బందికి సమాచారమిచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న ÷ర్ సిబ్బంది మంటలు ఆర్పేందుకు ప్రయత్నం చేస్తున్నారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com